# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 20 సెప్టెంబరు, 2026 | పేజీలు : 08


## కనువిందు చేసిన కరెన్సీ గణనాథుడు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో ఆర్యవైశ్య భవన్ లో కరెన్సీ గణనాథుడు భక్తులకు కనువిందు చేశాడు.ఆర్యవైశ్యులు విఘ్నేశ్వర స్వామి వారికి 9,99,999 రూపాయల కరెన్సీ మాలలతో శుక్రవారం రాత్రి అలంకరించారు.ఇందులో 20,50, 100, 500 నోట్లతో గణనాథుని అందంగా అలంకరించారు, భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని కరెన్సీ అలంకరణలో ఉన్న గణేష్ ని ఆసక్తిగా తిలకించారు.పూజా కార్యక్రమంలో చకిలం మారుతి లత, చిట్టి మల్ల వినయ్ వర్షిత దంపతుల చే అర్చకులు పారువెల్ల అభిషేక్ శర్మ పూజలు చేయించారు.ఈ కార్యక్రమం లో పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి, అధ్యక్షుడు కొమురవెల్లి భాస్కర్, సెక్రటరీ తోడుపునూరి రాజేంద్రప్రసాద్,క్యాషియర్ కొమురవెల్లి (కేబి) శ్రీనివాస్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బాదం వాణి,పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## డిజిటలైజేషన్‌తో న్యాయ విచారణ మరింత వేగవంతం



ప్రధాన జిల్లా న్యాయమూర్తి ఎస్. శివకుమార్

**ప్రజాపక్షం/కరీంనగర్:** మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన క్రిమినల్ చట్టాల ద్వారా న్యాయవ్యవస్థలో డిజిటలైజేషన్, ఎలక్ట్రానిక్ ఆధారాల నిర్వహణ అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయని కరీంనగర్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎస్. శివకుమార్ పేర్కొన్నారు. పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని అస్త్ర కన్వెన్షన్ హాలులో శనివారం న్యాయవ్యవస్థ, పోలీస్ శాఖల అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. న్యాయ, పోలీస్ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం, కోర్టు సంబంధిత ఆన్‌లైన్ ప్రక్రియలను సమర్థవంతంగా అమలు చేయడం, కేసుల సత్వర పరిష్కారం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ప్రధాన జిల్లా న్యాయమూర్తి ఎస్. శివకుమార్ మాట్లాడుతూ నేర న్యాయ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ఇంటర్–ఆపరేబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ ద్వారా వన్ డేటా – వన్ ఎంట్రీ విధానాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఈ–ఎఫ్ఐఆర్ , ఈ–చార్జ్‌షీట్ల వినియోగం తప్పనిసరి అని, ఎలక్ట్రానిక్ విధానంలో ఫిర్యాదుల నమోదు, డిజిటల్ సమన్లు , వర్చువల్ మోడ్‌లో సాక్షుల విచారణ వంటి ఆధునిక పద్ధతులు న్యాయ ప్రక్రియను మరింత సులభతరం చేస్తున్నాయని వివరించారు.

పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, న్యాయవ్యవస్థ, పోలీస్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయడం ద్వారా కేసుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, కోర్టు సంబంధిత ప్రక్రియల్లో జాప్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఐసిజెఎస్,సిసిటిఎన్ఎస్ ఆన్‌లైన్ ప్రక్రియల అమలులో భాగంగా ఈ–ఎఫ్ఐఆర్, ఈ–ఛార్జ్‌షీట్, ఈ–సమ్మన్స్ తదితర అంశాలపై చర్చించారు. ఈ–ఎఫ్ఐఆర్‌లను సంబంధిత కోర్టులు సకాలంలో స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని, వాటి పర్యవేక్షణ కోసం ఈ–ఎఫ్ఐఆర్ స్వీకరణ సమయంలో పీటీఎన్ నంబర్ నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా ఈ–ఛార్జ్‌షీట్‌లను సంబంధిత కోర్టులు నిర్ణీత కాలవ్యవధిలో పరిగణనలోకి తీసుకునేలా సమన్వయం చేసుకోవాలని, తద్వారా కేసుల పరిష్కారంలో జాప్యాన్ని నివారించాలని సూచించారు. వర్తించే సందర్భాల్లో సాక్షులు, నిందితులకు భౌతిక సమన్లకు బదులుగా ఈ–సమ్మన్స్ విధానం ద్వారా సమన్లు జారీ చేసే ప్రక్రియను ప్రోత్సహించాలని సమావేశంలో చర్చించారు. ఈ విధానాన్ని సకాలంలో అమలు చేయడం ద్వారా సమన్ల జారీ, అమలులో మరింత సమర్థత సాధించవచ్చని తెలిపారు. కోర్టు, పోలీస్ సిబ్బందికి ఈ–ఎఫ్ఐఆర్, ఈ–ఛార్జ్‌షీట్ స్వీకరణ, ఈ–సమ్మన్స్ విధానాలపై సంయుక్తంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించే అంశంపై చర్చించారు. ఈ–ఎఫ్ఐఆర్‌లు, ఈ–ఛార్జ్‌షీట్‌లు, ఈ–సమ్మన్స్‌కు సంబంధించిన ప్రక్రియల్లో కోర్టు, పోలీస్ సిబ్బంది మధ్య సమన్వయాన్ని మరింత మెరుగుపరచాలని సూ చించారు. తీర్పుల ప్రతులు, సాక్షుల వాంగ్మూలాలను సకాలం లో ఆన్‌లైన్‌లో నమోదు చేసి అందుబాటులో ఉంచడం ద్వారా కేసుల పురోగతిని సమర్థవంతంగా పర్యవేక్షించాలని సూచించారు. కేసుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ కోసం ఈ–ఎఫ్ఐఆర్‌లు, ఈ–ఛార్జ్‌షీట్‌లు, స్వీకరించిన లేదా తిరస్కరించిన ఈ–ఎఫ్ఐఆర్‌లు, ఈ–సమ్మన్స్ కు సంబంధించిన గణాంకాలను క్రమం తప్పకుండా అందించాలని సూ చించారు. ఛార్జ్‌షీట్‌లను అన్ని పని దినాల్లో స్వీకరించేలా సంబంధిత కోర్టులతో సమన్వయం చేసుకోవాలని, తద్వారా కేసుల దాఖలు ప్రక్రియలో అనవసర జాప్యాన్ని నివారించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. అలాగే గ ంగాధర పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత కేసులకు సంబంధించి కోర్టు పరిధి మారిన నేపథ్యంలో, ఆయా కేసుల స్వీకరణకు సంబంధించిన అంశాలను ప రిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. న్యాయవ్యవస్థ, పోలీస్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ సాంకేతి క పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా కోర్టు సం బంధిత ప్రక్రియలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సూచించారు. ఈ సమావేశానికి న్యా యమూర్తులు, పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూమ్ ఇళ్లకు మరమ్మతులు

### నీరు, విద్యుత్, రోడ్డు వంటి కనీస వసతులు తప్పనిసరిగా కల్పించాలి

### కలెక్టర్ చిత్రా మిశ్రా



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్, హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కు అవసరమైన మరమ్మతులు చేయించి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో గృహ నిర్మాణ శాఖ, ఆర్ అండ్ బీ అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిసరాలు శుభ్రం చేయించాలని పేర్కొన్నారు. ఇళ్ల వద్ద ప్రస్తుత పరిస్థితి, అవసరమైన మరమ్మత్తులు, కల్పించాల్సిన నీటి, విద్యుత్, రోడ్డు తదితర కనీస సౌకర్యాల గురించి చర్చించారు. అర్హులకుఇల్లు అందించిన తర్వాత సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు ముందస్తుగా చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ డీఈ ప్రవీణ్, ఆర్అండ్ బీ డీఈ శ్రీకాంత్, జేఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వరి సాగులో ఆధునిక సాంకేతిక పద్ధతులను ప్రోత్సహించాలి



వివరాలు మెయిన్‌లో...

## త్రికుటాలయంలో పర్యాటక దినోత్సవ వేడుకలు



కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**ప్రజాపక్షం /రాయికల్ :** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27న జగిత్యాల జిల్లాలోని రాయికల్ గ్రామం, మండలంలోని శ్రీ చెన్నకేశవనాథ ఆలయం (త్రికూటాలయం)లో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. పర్యాటక రంగం ప్రాధాన్యత,ఆర్థిక అభివృద్ధి, ఉపాధి కల్పన, సాంస్కృతిక మార్పిడి, సుస్థిర అభివృద్ధిలో పర్యాటక రంగం పోషించే కీలక పాత్రపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.2026 సంవత్సరానికి "డిజిటల్ అజెండా మరియు కృత్రిమ మేధస్సుతో పర్యాటక రంగం పునర్‌రూపకల్పన" అనే థీమ్‌ను నిర్ణయించినట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లాలోని పర్యాటక ప్రదేశాల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేస్తూ, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ నిర్వహణపై ఈ నెల 09న రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో తాను పాల్గొన్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను రాయికల్‌లోని శ్రీ చెన్నకేశవనాథ ఆలయం (త్రికూటాలయం)లో నిర్వహించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.జిల్లాలోని చారిత్రక,ఆధ్యాత్మిక,సాంస్కృతిక, పర్యాటక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాల విశిష్టతను ప్రజలకు తెలియజేస్తూ పర్యాటక రంగ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## వేగవంతంగా అభివృద్ధి పనులు పూర్తి

### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



వివరాలు మెయిన్‌లో...

## నూతన ట్రాఫిక్ ఔట్‌పోస్టు ప్రారంభించిన సిపి

**ప్రజాపక్షం/కొత్తపల్లి :** కరీంనగర్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రయాణీకుల భద్రతే ధ్యేయంగా తెలంగాణ చౌక్, మంచిర్యాల చౌరస్తాలో ఏర్పాటు చేసిన నూతన ట్రాఫిక్ ఔట్‌పోస్ట్ బూత్‌లను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం శనివారం ప్రారంభించారు. ట్రాఫిక్ ఏసిపియాదగిరి స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య, సబ్ ఇన్స్పెక్టర్లు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం / గన్నేరువరం :** గన్నేరువరం మండలం చాకలివానిపల్లె గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శనివారం రోజున శంకుస్థాపన నిర్వహించారు. విబిజి రాంజీ నిధులు రూ.160000 వ్యయంతో చేపడుతున్న ఈ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ రేపాక బాసవ్వ, ఉప సర్పంచ్ కూన సంతోష్‌తో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇట్టం రాజు, వార్డు సభ్యులు బోయిని బాలయ్య, నక్క లావణ్య, నక్క లచ్చవ్వ, బామండ్ల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాతంగి అనిల్, గ్రామ శాఖ అధ్యక్షుడు కూన చంద్రశేఖర్, రేపాక బాబు, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్వాధార్ హోమ్‌ను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

**ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ స్థానిక స్వాధార్ హోమ్‌ను శనివారం సందర్శించారు. అనంతరం డ్రగ్ డీ అడిక్షన్ కేంద్రాన్ని సందర్శించి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను రోగులకు వివరించారు. అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు తణుకు మహేశ్, ఎలుగు తన్మయ్, స్వాధార్ హోమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఇఒను కలిసిన ఎస్‌జిటియు నూతన కార్యవర్గం

**ప్రజాపక్షం /రాయికల్ :** మండల ఎస్‌జిటీయూ ఉపాధ్యాయుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులు శనివారం మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్‌జిటియు రాయికల్ మండల అధ్యక్షుడు దొంగ జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్‌జిటియు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, విద్యా రంగ అభివృద్ధికి సంఘం తరపున కృషి చేస్తామని తెలిపారు.మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు కార్యక్రమంలో ఎస్‌జిటియు మండల ప్రధాన కార్యదర్శి జి.రాజేశం, నూతన కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్,రాజారెడ్డి,రాజేందర్,రాము,రమేష్, పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి




**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల :** ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాల్సిందేనని పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అనే భావనను బలోపేతం చేయడమే స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి అన్నారు. శనివారం సిరిసిల్ల పురపాలక సంఘ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా హి సేవ 2026 వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హి సేవ అనే ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై పరిసరాల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ మన ఊరు పరిశుభ్రత మన బాధ్యత అనే భావనను ప్రతి ఒక్కరిలో పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఖాదీర్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, మున్సిపల్ విప్ బుర్ర మల్లికార్జున్, కౌన్సిలర్ సభ్యులు బూర బాలు, ఎర్రం వెంకట్రాజం, మొగిలి నాగరాజు,భాగ్యలక్ష్మీ దేవరాజ్, ఎలుక వెంకటేశం, ఆ డెపు చంద్రకళ ప్రభాకర్, రూప సాయికృష్ణ, పాషికంటి రమ్య సత్యనారాయణ, బత్తుల రమేశ్, కోఆప్షన్ సభ్యులు నంది శంకర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల పనితీరుపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన




**ప్రజాపక్షం/వీర్నపల్లి:** విద్యార్థులకు కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, సమాజం,ప్రభుత్వ వ్యవస్థల పై ప్రాథమిక అవగాహన కల్పించేందుకు మండల కేంద్రంలోని పిఎంశ్రీ, ఎంపిపిఎస్, ఎంపిపిఎస్(ఎ/ఎన్) విద్యార్థులు స్థానిక ప్రభుత్వ సంస్థలను సందర్శించారు.ఈ క్షేత్ర స్థాయి పర్యటన ద్వారా స్థానిక పరిపాలన, ప్రజా సేవలు, ప్రభుత్వ కార్యాలయాల పనితీరును విద్యార్థులు అత్యంత ఆసక్తిగా పరిశీలించారు. పర్యటనలో భాగంగా విద్యార్థులు పోలీస్ స్టేషన్, గ్రామ పంచాయతీ, తహసీల్దార్, ఎంపిడిఒ, గ్రామీణ బ్యాంకు కార్యాలయాల్లోని వివిధ విభాగాలను సందర్శించి, అధికారులు, సిబ్బందితో ముఖాముఖి మాట్లాడారు. కార్యాలయాల ముఖ్య అధికారులు విద్యార్థులను సాదరంగా ఆహ్వానించి, స్థానిక సంస్థల యొక్క విధులు, నిధుల వినియోగ, ప్రజలకు వారు అందించే సేవల ప్రాధాన్యతను వివరించారు. బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి ఈ వయసు నుంచే ప్రజాస్వామ్య వ్యవస్థలపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని అధికారులు పేర్కొన్నారు. ఇటువంటి క్షేత్రస్థాయి పర్యటనలు విద్యార్థుల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు వివరాలు అందించిన ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బందికి పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రజిత, రాజశేఖర్, ఉపాధ్యాయులు ప్రవీణ, మౌనిక, మనోజ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక ప్రతిభ పురస్కార్‌కు ఆహ్వానం

**ప్రజాపక్షం /రాయికల్ :** రాయికల్ మండల వ్యాప్తంగా ఉన్న నూతన కళాకారులు,కళారంగంలో ఇప్పటికే రాణిస్తున్న కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రజా చైతన్య వేదిక–రాయికల్ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రతిభ పురస్కార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు చింతకుంట సాయికుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాకారులు పాల్గొని తమలోని కళా ప్రతిభను ప్రదర్శించేందుకు చక్కటి అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గాయకులు, నృత్యకారులు, నటులు, దర్శకులు, రచయితలు తమ ప్రతిభను ప్రదర్శించి కళారంగంలో మరింతగా రాణించాలని ఆయన కోరారు.ఎంట్రీ ఫీజు సింగిల్ కు :200/గ్రూప్ కు :500/ చెల్లించాలని ఎంట్రీ ఫీజు చెల్లించే స్తోమత లేని కళాకారులకు ఉచితంగా అవకాశం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.ప్రతిభ ఉన్న ప్రతి కళాకారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాల కోసం98499 09634 నంబర్‌ను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మినీ చిత్రాల దర్శకులు కరిసెంగ ప్రసన్న కుమార్ కూడా భాగస్వామిగా ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలి

### ప్రధాని మోదీకి లేఖ రాసిన మాజీ ఎంపి గొట్టె భూపతి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ ఎంపీ గొట్టె భూపతి ప్రధానమంత్రి నరేంద్రమోదీకి లేఖ రాశారు. పెద్దపల్లి ప్రాంతంలో సింగరేణి కాలరీస్,ఎన్టీపిసి,ఎరువుల కర్మాగారంతో పాటు ఎన్నో భారీ పరిశ్రమలు నెలకొని ఉన్న విషయాన్ని ఆయన తన లేఖలో ప్రస్తావించారు.వీటితోపాటు చిన్న,మధ్యతరహా పరిశ్రమలలో తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా దేశం నలుమూలల నుంచి ఎంతో మంది ఉద్యోగ, ఉపాధి నిమిత్తం ఈ ప్రాంతానికి వచ్చి స్థిరపడ్డారని మాజీ ఎంపి భూపతి ప్రధానికి రాసిన లేఖలో వివరించారు.ఉద్యోగులు,కార్మికుల పిల్లలు ప్రైవేటు కాలేజీలు, విద్య సంస్థల్లో చేరడానికి చాలా సమస్యలున్నాయని, అందులో ప్రధానమైనది ఆర్థిక సమస్య అని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలోని పరిశ్రమలు, సంస్థలతోపాటు ప్రైవేటు పరిశ్రమలు, సంస్థల్లో వేలాది మంది ఉద్యోగులు పనిచేస్తూ ఉపాధి పొందుతున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. వీరందరినీ దృష్టిలో పెట్టుకుని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలని ఆయన ప్రధానిని కోరారు. ఈ విషయంపై దృష్టి సారించి,పారిశ్రామిక పట్టణంగా గుర్తింపు పొందిన పెద్దపల్లి లేదా గోదావరిఖని ప్రాంతాల్లో సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలని మాజీ ఎంపి గొట్టె భూపతి ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు.

## పూజల్లో పాల్గొన్న సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:** గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మార్వాడి మందిర్‌లోని గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మర్వాడీ నిర్వాహకులు కమల్ సోనీ, మధు, వేణు, వసావా, పవన్ ముందాడ తదితరులు నరేందర్ రెడ్డిని ఆహ్వానించారు. గణేష్ పూజ అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వెంకటేశ్వర స్వామి దర్శనం అన్నమయ్యచే ప్రసాదం స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్నారు. పటేల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సంతోష్‌నగర్‌లోని గణేష్ మండపంలో గడమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జ్యోతినగర్‌లోని గణేశ్ మండపంలో భాగ్యనగర్‌లోని గణేష్ చౌరస్తా వద్ద గల గణేశ్‌మండపంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పర్యాటక దినోత్సవం ఘనంగా నిర్వహించాలి : అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/కరీంనగర్:** ఈనెల 27న పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో వేడుకలు ఘనంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో తన చాంబర్‌లో డివైఎస్ఒ శ్రీనివాస్ , జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి, ఈ కార్యక్రమ నోడల్ ఆఫీసర్ తిరుపతి రావు, టూరిజం ఎఐ జీవన్ రెడ్డి తో పర్యాటక దినోత్సవ ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఉన్న ఎల్ఎండిడ్యాం, బస్టాండ్ ఎదుట ఉన్న మ్యూజియంను విద్యార్థులు సందర్శించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

## నిమజ్జనం శోభాయమానంగా జరపాలి

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గణేష్ నిమజ్జనం శోభాయమానంగా జరపాలని గ్రామ సర్పంచ్ అంది సుభాష్ తెలిపారు. శనివారం గణేష్ ఉత్సవ నిర్వాహకులతో మాట్లాడుతూ, ఊరేగింపు ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చూడాలని, పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలి

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మండలంలో పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని మండల బిజెపి నాయకులు అన్నారు. దోమల బెడద పెరిగి విష జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారని, తక్షణమే గ్రామంలో ఫాగింగ్ చేసి, మోరీలను శుభ్రం చేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, అంతేకాకుండా 15, 16వ ఆర్థిక సంఘం ద్వారా ఎన్ని నిధులు మంజూరు అయ్యాయని, ఎన్ని నిధులను వినియోగిస్తున్నారని పాలక వర్గానికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలోతిరుపతి, చందుపట్ల లక్ష్మారెడ్డి, బాలకృష్ణ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

## పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్ష ఎన్నిక

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలోని గర్జనపల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కమిటీ ఎన్నికలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యక్షుడిగా ప్రశాంత్‌ను, కార్యదర్శిగా దోమకొండ రాజేశ్వరి, ఉపాధ్యక్షుడిగా మల్యాల సరిత, పోతుగంటి కవిత, కోశాధికారిగా గుంటుకు నరేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి భూక్య గజన్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రశాంత్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కమిటీ సభ్యులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.స్థానిక సర్పంచ్ రాకేష్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ శ్రావణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కులేరి ప్రేమ్ సాగర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయం హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం/సారంగాపూర్:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు దేవాదాయ శాఖ పరిశీలకులు రాజమొగిలి పర్యవేక్షణలో శనివారం రోజున నిర్వహించారు. మొత్తం 19,29,599 రూ.లు సమకూరినట్లు అధికారులు తెలిపారు. ఇందులో 17,09,150 నోట్లు, 2,20,449 రూ.లు నాణెములు రాగా, 19 యు.ఎస్.ఏ డాలర్స్, 630 యుఏఇ దర్హమ్స్ వచ్చాయని ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి అనూష, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ పోరండ్ల శంకరయ్య, పెంబట్ల సర్పంచ్, కోనాపూర్ సర్పంచ్ , మాజీ ధర్మకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం /రాయికల్ :** నిరుద్యోగ యువత ఉచిత వృత్తి శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని జివిఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ రాష్ట్ర ప్రతినిధి సాయి శ్రీనివాస్ అన్నారు.శనివారం ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్,టైలరింగ్ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నైపుణ్య శిక్షణతో స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.కార్యక్రమంలో జివిఆర్ ప్రిన్సిపల్ మహేష్, జీయర్ ట్రస్ట్ ఇన్‌చార్జి ఏ.ఎం. రాజురెడ్డి,ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి,రఘుపతి,సిబ్బంది ప్రమోద్, నాగేందర్,చిరంజీవి,కృష్ణవేణి,వనిత పాల్గొన్నారు.

# రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో ఆక్రమణల నివారణకు ప్రత్యేక చర్యలు

**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలంలోధర్మపురి అటవీ రేంజ్ పరిధిలోని బీరుపూ ర్ మండలం నర్సింపల్లి రిజర్వ్ ఫారెస్ట్‌లోని కొత్తగా ఆ క్రమణలు జరగకుండా నిరోధించేందుకు అటవీ శాఖ అధికారులు ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టారు.అసునూరి గూడెం,బీర్పూర్ గ్రామానికి చెందిన ఏదుల రామన్న ఎస్/ఒ చిన్న నర్సయ్య నర్సింహులపల్లి రిజర్వ్ ఫారెస్ట్ భూమిలోకి ప్రవేశించి,అనుమతి లేకుండా భూమిని సాగుకు వినియోగిస్తూ పంట సాగు చేస్తున్నట్లు అటవీ శాఖకు సమాచారం అందింది. సమాచారం అందిన వెంటనే ధర్మపురి రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ వి. శ్రీనాథ్ ఆధ్వర్యంలో రేంజ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించారు.తనిఖీలో రిజర్వ్ ఫారెస్ట్ భూమిలో అనధికారికంగా సాగు చేసిన పంటను గుర్తించి, అటవీ భూమిని మరింత ఆక్రమణకు గురికాకుండ చట్టాల ప్రకారం ఆక్రమణకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ట్రెంచ్‌లు (కందకాలు) ఏర్పాటు చేసి భవిష్యత్తులో అటవీ భూమిలోకి ప్రవేశించి ఆక్రమణ లేదా సాగు చేపట్టకుండా నిరోధక చర్యలు చేపట్టారు. అలాగే నిందితునిపై బైండ్ ఓవర్ కేసు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ధర్మపురి రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ వి.శ్రీనాథ్ మాట్లాడుతూ, తెలంగాణ అటవీ చట్టం, 1967 ప్రకారం రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో అనధికార ప్రవేశం, సాగు కోసం అటవీ భూమిని క్లియర్ చేయడం, భూమిని సాగుకు సిద్ధం చేయడం వంటి చర్యలు నిషేధితమైనవని, ఉల్లంఘనలకు చట్టప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు.అటవీ భూములపై కొత్తగా ఆక్రమణలు జరగకుండా ధర్మపురి రేంజ్ పరిధిలోని ఆక్రమణకు అవకాశం ఉన్న ప్రాంతాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని, అన్ని బీట్,రేంజ్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.రిజర్వ్ ఫారెస్ట్ భూముల్లో అనధికారిక సాగు, నిర్మాణాలు, చెట్ల నరికివేత, అటవీ వృక్ష సంపద తొలగింపు లేదా ఇతర ఆక్రమణ కార్యకలాపాలకు పాల్పడటం వల్ల అటవీ సంరక్షణకు తీవ్ర ఆటంకం కలుగుతుందని, అటవీ భూములను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అటవీ శాఖ పేర్కొంది.నిరంతర గస్తీ, క్షేత్రస్థాయి తనిఖీలు అవసరమైన చట్టపరమైన చర్యలు కొనసాగిస్తామని ధర్మపురి రేంజ్ అటవీ శాఖ అధికారులు తెలిపారు.

## కెజిబివి బీర్పూర్ పాఠశాలను సందర్శించిన జగిత్యాల జిల్లా విద్యాధికారి

**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలోని కెజిబివి పాఠశాల ను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కె రాము తనిఖీ చేసిన అనంతరం విద్యార్థుల చదువు యొక్క పురోగతిని పరిశీలించి తగిన సూచనలు చేయడం జరిగింది.అలాగే విద్యార్థులకు కల్పిస్తున్న వసతుల పట్ల కెజిబివి ఎస్ఓ రజిత అడిగి తెలుసుకోవడం జరిగింది.ఇదే కార్యక్రమంలో విద్యార్థులకు బ్యాగులను బీర్పూర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రాజగోపాల్ రావు, బీర్పూర్ గ్రామ సర్పంచ్ హరీష్ లతో విద్యార్థులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సిరుప నాగభూషణం, అలాగే తుంగూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి భాస్కర్ రెడ్డి,సిఆర్పిలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణపై తహసీల్దార్‌కు వినతి

**ప్రజాపక్షం/ముత్తారం:**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామ పంచాయతీలో గల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని, వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి సరిహద్దులు నిర్ణయించాలని కోరారు .శనివారం మండల కేంద్రంలో ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో తహసీల్దార్ మధుసూదన్ రెడ్డికి ఈ విషయమై సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి వినతిపత్రం సమర్పించారు .ఓడేడు గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 338/2 లో గల 1.05 ఎకరాల విస్తీర్ణంలో 201920 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సెగ్రిగేషన్ షెడ్డు (తడి,పొడి చెత్త వేరుచేసే కేంద్రం), వైకుంఠ ధామం నిర్మాణాలను పూర్తి చేసింది.అయితే,ఈ ప్రభుత్వ నిర్మాణ ప్రాంతానికి ఆనుకొని ఉన్న కొందరు రైతులు.. అక్కడ ఉన్న మామిడి వృక్షాలను నరికి,కాల్చివేసి గ్రామ పంచాయతీ స్థలాన్ని ఆక్రమించుకున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ ప్రభుత్వ నిర్మాణాలకు సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ఉండాలంటే, వాటి చుట్టూ స్పష్టమైన హద్దులను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.ఆక్రమణకు గురైన గ్రామ పంచాయతీ ఆస్తిని కాపాడి, వెంటనే సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాలని,సదరు స్థలాన్ని పంచాయతీకి అప్పగించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట పాత్రికేయుల నిరసన



**ప్రజాపక్షం /మల్లాపూర్:** ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రభుత్వానికి అధికారులకు వారధిగా ఉన్న పాత్రికేయుల ను దుర్భాషలాడిన మాజీ ఎంపిపి నల్ల రాజన్నపై చర్యలు తీసుకోవాలని మండల పాత్రికేయులు అన్నారు. ఈ మే రకు తాసిల్దార్ కార్యాలయం ఎదుట యూనియన్లకు అతీ థంగా కార్యాలయంముందు జర్నలిస్టులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. టియుడబ్ల్యుజె యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రామ్ గోపాల్ మాట్లాడుతూ సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులపై అధికార పార్టీకి చెం దిన మాజీ ఎంపిపి ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాద ని తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నందయ్యతో ఫోన్లో మాట్లాడి జరిగిన సంఘటనపై వివరించి చ ర్యలు తీసుకోవాలని సూచించారు. లేనియెడల రాష్ట్రస్థాయిలో యూనియన్ నాయకులు సంప్రదించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశా రు. కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎలక్ట్రాన్ మీడి యా జిల్లా అధ్యక్షుడు అంజు గౌడ్, రాష్ట్ర నాయకులు శంక ర్ సౌకత్ అలీ, టీయూడబ్ల్యూజేయు మాజీ మెంబర్ చింతలూరీ రంజిత్ కుమార్ ,మండల పాత్రికేయులు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాంప్రసాద్,కృష్ణమాచారి, సంజీవ్,మిడిదొడ్డి మల్లేష్,ముత్యాల రమేష్,నూనె ఆంజనేయులు, సతీ ష్,రాజేందర్,మహేష్, శ్రీనివాస్,వెంకటేష్,సుధాకర్,మహేష్,సురేందర్,పాల్గొన్నారు.

## అధికారుల కోసం ఎదురుచూడకుండా.. గుంతలు పూడ్చిన గ్రామపంచాయతీ!

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం నుంచి వర్ష కొండ, గోదూరుకు వెళ్లే తమ సరిహద్దు లోపు వరకు ప్రధాన రహదారులపై ఏర్పడిన భారీ గుంతలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కంకరతో కూడిన దస్టుతో పూడ్చి ప్రయాణికుల ఇబ్బందులను సర్పంచ్ బద్దం గోపి,ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్, పాలకవర్గ సభ్యులు తొలగించారు. ఆర్అండ్‌బిశాఖ ఆధ్వర్యంలో ప్యాచ్‌వర్క్ చేపట్టాల్సి ఉన్నప్పటికీ, గుంతలపై పలుమార్లు పత్రికల్లో కథనాలు వచ్చినా అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో గ్రామపంచాయతీ పాలకవర్గమే ముందుకొచ్చింది. ప్రయాణికుల భద్రత, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తాత్కాలికంగా గుంతలను పూడ్చుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపినాయకులు తీగల శ్రీధర్‌రెడ్డి,పాలకవర్గ సభ్యులు,పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా, లైంగిక దోపిడీలు అరికట్టాలి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** మానవ అక్రమ రవాణా, లైంగిక దోపిడీలను అరికట్టాలని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "మానవ అక్రమ రవాణా, లైంగిక దోపిడీ" అనే అంశంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ బలవంతంగా భయపెట్టి మోసంతో మనుషులను రవాణా చేయడం, మహిళలు,బాలికలపై లైంగిక దాడులు చేయడం చట్టరీత్యా పెద్ద నేరమని, విద్యార్థులు ఇలాంటి సంఘటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా, బాలికల పట్ల లైంగిక దోపిడీలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం జడ్జి గణేష్ మాదక ద్రవ్యాలను అరికడతామని విద్యార్థులచే ప్రమాణం చేయించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ,, సెంకడ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య,లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు ,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, సంయుక్త కార్యదర్శి గుడ్ల వెంకటేష్, న్యాయవాదులు బొబ్బిలి శ్యామ్, వేముల స్నేహ,కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలత,ఎక్సైజ్ సిఐ రూప, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడుకి సన్మానం

**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొరకొప్పుల తులసి రామ్ గౌడ్ ను ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ ప్రణాళిక సంఘం మాజీ బోర్డు సభ్యులు,ఉమ్మడి కామన్పూర్ మండల మాజీ ఎంపిపి రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కోలేటి మారుతి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తులసి రామ్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కోలేటి మారుతి, మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ముస్త్యాల శ్రీనివాస్,రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్, కాళేశ్వర దేవస్థాన కమిటీ సభ్యులు కాటం సత్యం,పన్నూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముమ్మడి రఘు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్ల.తిరుమల్,తదితరులు పాల్గొని నూతన మండల అధ్యక్షుడు తులసి రామ్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## పిఆర్‌సి అమలుతో పాటు పెండింగ్ డిఎలు విడుదల చేయాలి




**ప్రజాపక్షం/ధర్మపురి :** తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని వెంటనే అమలు చేసి,పెండింగ్‌లో ఉన్న ఆరు డిఎలను విడుదల చేయాలని టీఆర్‌టీఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గజబీంకర్ గోవర్ధన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ధర్మపురి మండలంలో నిర్వహించిన టీఆర్‌టీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పీఆర్సీ అమలులో జాప్యం, డీఏల విడుదలలో ఆలస్యం కారణంగా ఉపాధ్యాయ,ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పీఆర్సీ అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించి,పెండింగ్ డీఏలను తక్షణమే విడుదల చేయాలని కోరారు.ఉపాధ్యాయ, ఉద్యోగుల హక్కుల సాధన కోసం టీఆర్‌టీఎఫ్ నిరంతరం కృషి చేస్తోందని, సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయిని విజయానంద్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దాసరి భీమన్న, మండల అధ్యక్షుడు బండారి సతీష్, ప్రధాన కార్యదర్శి మెరుగు రమేష్,నాయకులు భూమా రెడ్డి, డి.వెంకటరమణ, సాదు శ్రీకాంత్, వొజ్జల మహేష్,రాజన్న,నాగేశ్వర్, కనకయ్య,పాల్గొన్నారు.

## ఆది దేవుడికి ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం, రామగుండం పట్టణం, ఎన్‌టిపిసి ప్రాంతాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలను పెద్దపల్లిడిసిసి కోఆర్డినేటర్(జెబిఎం) ఆలకుంట రాజేశం శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్న యువతను రాజేశం అభినందించారు.

## ప్రధాన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల పరిధిలోని పోతారం గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్యకు శనివారం గ్రామంలో ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. గత కొ ద్ది రోజుల క్రితమే ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డును అందుకున్న సందర్భంగా శనివారం పోతారం ప్రైమరీ స్కూల్ ఆవరణలో గ్రామస్తు లు,యువకులు కలిసి ఆయనను శాలువాతో సత్కరించి, మెమొంటో ను అందజేశారు.విద్యా రంగంలో ఆయన అందిస్తున్న సేవలను ఈ స ందర్భంగా పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నెత్తెట్ల శ్రావణ్,చేల్కల నరేందర్,రాజయ్య,గోనెల సం తు,ఊట్ల శ్రీను, ముస్కే అశోక్, నాంసాని సునీల్ కుమార్,ఉప్పు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొని సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ పంచాయితీ ఆవరణలో శనివారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే జారీ చేయబడిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్ కాసం రాజశేఖర్,జిపిఓ జనార్ధన్ చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కాసం రాజశేఖర్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యవసర సరుకులను పొందడంతో పాటు,వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ,సేవలను పొందేందుకు రేషన్ కార్డు ముఖ్యమైన గుర్తింపుగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.అనంతరం ఎస్ ఐ ఆర్ 2026 ఈసీ విచారణ నోటీసులు,వ్యక్తి రుజుపత్ర విచారణ కార్యక్రమంలో భాగంగా అధికారులు నోటీసులు అందుకున్న ఓటర్ల నుండి అభ్యంతరాల స్వీకరణ ,నిజ ధ్రువీకరణ పత్రాలతో పాటు, మ్యాపింగ్ ,అనామాలిస్ జాబితాలోని ఓటర్ల కోసం ఏర్పాటుచేసిన విచారణ కేంద్రాన్ని సర్పంచ్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసం రాజశేఖర్ ,ఉప సర్పంచ్ సంగం రజిత తిరుపతి ,జిపిఓ జనార్ధన్,కార్యదర్శి జీవన్,రెవిన్యూ సిబ్బంది,బి ఎల్ ఓ లు స్వప్న,తిరుమల,రేషన్ డీలర్ రాజేషం,వార్డు సభ్యులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన కౌన్సిల్ బృందం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ పట్టణంలోని ఊర చెరువు వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహా నిమర్జనం ఏర్పాట్లను సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, కమిషనర్ రమేష్,సుల్తానాబాద్ ఎస్ఐచంద్రకుమార్,కౌన్సిలర్లతో కలిసి శనివారం పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిమర్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నామని వారు పేర్కొన్నారు.వైస్ చైర్మన్ అంతటి పుష్పలత,కౌన్సిల్ సభ్యులు,స్వరూప శేఖర్,రాజమల్లు,సమతా కుమార్,శోభ శ్రీనివాస్,సాయికుమార్,వరప్రదీప్,రాజు,ప్రభాకర్,శంకరమ్మ ఓదేలు. శ్రావణి రాకేష్,సిద్ధ తిరుపతి,పద్మ, రవీందర్, మున్సిపల్ సిబ్బంది,అధికారులుపాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన ఆకుల నర్సయ్య కుటుంబాన్ని, అలాగే గుడుగుల కొమురయ్య కుటుంబాన్ని,ఐతరాజ్‌పల్లి గ్రామంలోని మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించి,కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.దాసరి మనోహర్ రెడ్డి వెంట సర్పంచ్‌లు గుడుగుల సతీష్, డికొండ భూమేష్,చొప్పరి అంజన్న మాజీ పాక్స్ చైర్మన్ సందీప్ రావు,మాజీ సర్పంచ్ బోయిని రాజమల్లు,మాజీ కౌన్సిలర్ సంపత్,ఆకుల రాజయ్య,నాయకులు ఉన్నారు.

## ఎర్దండి పంచాయతీ పాలకవర్గం తీర్మానం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామపంచాయతీ పాలకవర్గం, రైతులు, గ్రామ ప్రజలు శనివారం సమావేశమై కీలక తీర్మానం చేసుకున్నారు. ఈ సందర్భంగా సమావేశంలో రోడ్డు ప్రమాదాల నివారణకు సర్పంచ్ కల్లెడ గంగాధర్, పాలకవర్గం ఆధ్వర్యంలో సమావేశమై, ఆర్ అండ్ బి రోడ్డు, సీసీ రోడ్లపై వరి, మొక్కజొన్న, సోయాబీన్ పంటలను ఆరబెట్టరాదని ఏకగ్రీవంగా తీర్మానించారు.ఉపాధి హామీ పథకంలో నాటిన మొక్కలను కాల్చకుండా సంరక్షించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా విధించాలని నిర్ణయించారు.ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు , రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడలపైనా ఆసక్తి పెంచుకోవాలి

### కళాశాల ప్రిన్సిపల్ మాధవీలత




**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపైనా ఆసక్తి పెంచుకోవాలని పెద్దపల్లి జిల్లా డీవైఎస్ఓ అక్కపాక సురేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మాధవీలత సూచించారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన జోనల్ స్థాయి అథ్లెటిక్స్ పోటీల సందర్భంగా వారు మాట్లాడారు.జోన్ పరిధిలోని నాలుగు మండలాల నుంచి బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొని వివిధ అథ్లెటిక్స్ విభాగాల్లో తమ ప్రతిభను చాటారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీపడి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు.ఈ సందర్భంగా డీవైఎస్ఓ అక్కపాక సురేష్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.చదువుతోపాటు ప్రతిరోజూ కొంత సమయం క్రీడలకు కేటాయించాలని సూచించారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వంతోపాటు నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.అనంతరం వివిధ అథ్లెటిక్స్ విభాగాల్లో విజయం సాధించిన క్రీడాకారులకు డీవైఎస్ఓ అక్కపాక సురేష్, ప్రిన్సిపల్ మాధవీలత బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ జోనల్ కన్వీనర్ దాసరి రమేష్,మండల కన్వీనర్ తాండ్ర ప్రణయ్, వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

### మంథని సిఐ స్వామి

**ప్రజాపక్షం/రామగిరి :** ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారుల పై చర్యలు తీసుకుంటున్నామని మంథని సీఐ బి.స్వామి తెలిపారు. శనివారం రామగిరి మండలం నవాబుపేట గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు.ఇందులో భాగంగా పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు.కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా 70 ద్విచక్ర వాహనాలు,ఒక టాటా ఏస్ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. వీటిలో 13 వాహనాలకు సరైన పత్రాలు లేకపోవడంతో పాటు నంబర్ ప్లేట్లు లేనట్లు గుర్తించి చర్యలు చేపట్టారు. సీఐ బి.స్వామి మాట్లాడుతూ ప్రజల భద్రత, నేరాల నియంత్రణలో భాగంగా గ్రామాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన పత్రాలు కలిగి ఉండాలని, నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రజలు చట్టాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.గ్రామాల్లో ప్రజల భద్రత కోసం నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.సైబర్ క్రైమ్ పోక్సో చట్టం డ్రగ్ దుర్వినియోగం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రామగిరి,ముత్తారం,మంథని ఎస్సైలు తాడవేని శ్రీనివాస్,రవి కుమార్,సందీప్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రేకులపెల్లిలో ఘనంగా 'పోషణ్ మాసం' వేడుకలు

### ఐసిడిస్ సూపర్‌వైజర్ సువర్ణ




**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని రేకులపెల్లి గ్రామంలో పోషణ మాసం షెడ్యూల్లో భాగంగా స్థానిక అంగన్వాడి కేంద్రాలలో పోషణ్ మాసం వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సువర్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.సమాజంలో చిన్నారులు,గర్భిణులు,బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా 'పోషణ్ మాసం' కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, పిల్లలకు ఇంట్లోనే తయారుచేసిన పౌష్టికాహారాన్ని అందించాలని ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్ ఎస్. సువర్ణ పిలుపునిచ్చారు. పిల్లల ఎదుగుదలకు ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని ప్రతిరోజు అందించాలి.విటమిన్లు, ఖనిజ లవణాలు సమృద్ధిగా లభించే ఆకుకూరలు, పప్పు దినుసులు, సీజనల్ పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలి.6 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రతిరోజు క్రమం తప్పకుండా బాలామృతం తినిపించాలని సూచించారు.ఈ వేడుకల సందర్భంగా చిన్నారులకు అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పోషకాహార అవగాహనపై గ్రామంలో ర్యాలీ నిర్వహించి,హాజరైన వారందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శేఖర్ పంచాయతీ కార్యదర్శి సురేష్,అంగన్వాడీ టీచర్లు రేవతి,సుమలత,ఆశ వర్కర్ సువర్ణ, ఉపసర్పంచ్ సతెమ్మ,తల్లులు,కిశోర బాలికలు మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూ విక్రయ కమిషన్ రచ్చ...రూ. 5 లక్షల బకాయి చెల్లించకుండా వేధింపులు

### రక్షణ కల్పించాలని అధికారులకు విజ్ఞప్తి

### బాధితుడు గాజుల నాగభూషణం

**ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్:** భూమి విక్రయానికి సంబంధించిన రూ.5 లక్షల కమిషన్ బకాయిలు చెల్లించకపోగా,తప్పుడు ఎస్సీ,ఎస్టీ కేసులతో తనపై ఒత్తిడి తెస్తూ కొలిపాక శ్రీనివాస్ ఆయన అనుచరులు తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారని బాధితుడు గాజుల నాగభూషణం సంచలన ఆరోపణలు చేశారు.శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాగభూషణం మాట్లాడుతూ ఆరేపల్లి శారదకు చెందిన భూమి అమ్మకంలో తాను మధ్యవర్తిగా ఉండి విక్రయం పూర్తి చేశానని నాగభూషణం తెలిపారు. అయితే తనకు రావాల్సిన రూ.5 లక్షల కమిషన్‌ను కొలిపాక శ్రీనివాస్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జూన్ నెలలో శ్రీనివాస్ పంపిన రూ.50 వేలు,ఆగస్టు12న కొలిపాక చిరంజీవి పంపిన రూ.40 వేలు,ఆగస్టు14న రెండు విడతల్లో రూ.30 వేల చొప్పున ఆన్‌లైన్ ద్వారా తన ఖాతాకు నగదు బదిలీ అయిన బ్యాంక్ రశీదులు, స్క్రీన్ షాట్లను ఆయన మీడియాకు చూపించారు.సెప్టెంబర్ 17న జరిగిన మీడియా సమావేశంలో కొలిపాక శ్రీనివాస్ అనుచరులు అరెపెల్లి శారద, దయ్యాల శివ లు నాగభూషణం ఎవరో తమకు తెలియదని బొకాయించారని పేరొన్నారు.ఈ భూమి వివాదాలు,ఎస్సీ,ఎస్టీ కేసు విషయాలను బయటకు చెప్పకుండా నోరు మూయించేందుకే కొలిపాక శ్రీనివాస్ స్వయంగా తన ఇంటికి వచ్చి పూజలు చేసి ఉచితంగా బోరింగ్ వేయించారని ఆరోపించారు.తాను చెబుతున్న విషయాలన్నీ అక్షరసత్యాలని, తన ఇద్దరి పిల్లలపై ఒట్టు వేసి కులదైవమైన పోషమ్మ గుడిలో ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానని నాగభూషణం స్పష్టం చేశారు.నిజాయితీ ఉంటే కొలిపాక శ్రీనివాస్ కూడా వారి కులదైవమైన పెద్దమ్మ గుడిలో తన పిల్లలపై ప్రమాణం చేయగలరా అని సవాలు విసిరారు.ప్రస్తుతం కొలిపాక శ్రీనివాస్ తోపాటు ఆయన అనుచరుల నుంచి తనకు తీవ్ర ప్రాణహాని ఉందని నాగభూషణం ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్,డిసిపి, ఎసిపితదితర ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని తనకు రక్షణ కల్పించాలని,తనకు రావాల్సిన కమిషన్ బకాయిలు రూ.5 లక్షల ఇప్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పరిశీలనలకే అధికారులు పరిమితమా ?

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** పవిత్ర పుణ్యక్షేత్రంగా విరజిల్లుతున్న వాల్గొండ శ్రీ రామలింగేశ్వర ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధికంగా నిధులు మంజూరు చేసి పుష్కరాలకు సర్వంగ సుందరంగా తీర్చిదిద్దాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు క్యాతం నరేష్ రెడ్డి అన్నారు.పుష్కరాల సమయం దగ్గరలోనే ఉండడంతో ఆగమేఘాల మీద రాష్ట్ర ప్రభుత్వం అధికారులను క్షేత్రస్థాయిలో పరిశీలనలు మౌలిక వసతుల కల్పనకు రూపకల్పన చేయాలంటూ ఆదేశించిందే తప్ప నిధులను మంజూరు చేయడం లేదని నరేష్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పుష్కరాలకు ఏడది కాలమే ఉన్నప్పటికీ తట్టెడు మట్టి కూడా ముట్టుకోలేదని, నిధుల మంజూరీలో జాప్యం చేయడం సరికాదన్నారు. రామలింగేశ్వరానికి పెద్ద మొత్తంలో భక్తులు వచ్చి పవిత్ర గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరిస్తారని, భక్తులకు సకల సౌకర్యాలు మౌలిక వసతులు కల్పించేలాయుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రైతుల రాకపోకలకు అనువుగా కుంటల బాట అభివృద్ధి

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ పరిధిలోని కుంటల బాటలో ఉన్న ముళ్లపొదలను తొలగించి,రైతుల రాకపోకలకు అనువుగా రహదారిని అభివృద్ధి చేయించిన గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మ ణ్ కి గ్రామ రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.వ్యవసాయ పనుల కోసం రైతులు నిత్యం ఉపయోగించే ఈ బాటను బొంతల మాటు, బుచ్చయ్య కుంట,నీళ్ల కుంట, మసుల్దార్ కుంట మీదుగా తురక దేవుని దర్గా వరకు దాదాపు రెండు కిలోమీటర్ల మేర శుభ్రపరిచి, రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దారు.దీంతో వ్యవసాయ పనులకు వెళ్లే రైతులకు,ట్రాక్టర్లు ఇతర వ్యవసాయ వాహనాల రాకపోకలకు ఎంతో సౌకర్యం కలిగిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మ ణ్ మాట్లాడుతూ,గ్రామ రైతుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని,రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## వెంకట్రావు పేటలో ఘనంగా పోషణ మాసం వేడుకలు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాలు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనుముల వెంకటేష్ పాల్గొని గర్భిణీలకు లింతలకు చిన్నారులకు అందించి పౌష్టికారాన్ని పంపిణీ చేశారు.పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రతిభ పంచాయతీ కార్యదర్శి సురేష్,ఎం ఎల్ హెచ్ పి శైలజ,ఏఎన్ఎం కోమల అంగన్వాడి టీచర్లు పద్మ,సంధ్యారాణి,జమున,ఆశా కార్యకర్తలు, గర్భిణీలు,బాలింతలు,తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్,ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన




**ప్రజాపక్షం / రాయికల్ :** పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్,ప్రతిమ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉచిత ఉపాధి శిక్షణ పొందుతున్న యువతకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డిజిటల్,ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ మధుసూదన్ మాట్లాడుతూ డిజిటల్ బ్యాంకింగ్ సేవలను సురక్షితంగా వినియోగించుకోవాలని,సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ నరేష్ మాట్లాడుతూ పిఎంఎస్‌బివై, పిఎంజెజెబివై బీమా పథకాలతో పాటు స్వయం ఉపాధి రుణాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో జీఎంఆర్ ప్రతినిధులు సాయి శ్రీనివాస్,మహేష్,జీయర్ స్వామి ట్రస్ట్ ఇన్చార్జి ఏ.ఎం రాజు రెడ్డి,ఆర్గనైజర్ రఘుపతి,సిబ్బంది ప్రమోద్,నాగేందర్,చిరంజీవి,కృష్ణవేణి,వనిత పాల్గొన్నారు.

# ప్రభుత్వ సౌకర్యాలను అందిపుచ్చుకోవాలి

సిర్పూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాము

**ప్రజాపక్షం/నిజామాబాద్ రూరల్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకుని భావి భారత పౌరులుగా ఎదగాలని సిర్పూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లాటికర్ రాము సూచించారు. శనివారం మండలంలోని సిర్పూర్ ప్రాథమిక పాఠశాలలో తల్లి దండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వారి అభ్యాసన సామర్థ్యాలను తల్లిదండ్రుల ఎదుట ప్రదర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల సామర్థ్యాలను గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం లాటికర్ రాము మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసంత, అనురాధ, గంగాప్రసాద్, సుష్మ, సుఖన్య, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త చర్యలు

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** వినాయక నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆర్టీఎన్ జిల్లా అధ్యక్షులు సామ కిషన్ ఎస్సై సతీష్‌కు వినతి పత్రం అందజేశారు. మండల అధ్యక్షులు పాలెపు చిన్నగంగారం, రంజిత్, గంగాధర్, నవీన్, మహేష్, మమత, లలిత పాల్గొన్నారు.

## కుటుంబానికి కాలేజీ యాజమాన్యం ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/మాక్లూర్ :** మండలంలోని గుంజలి గ్రామంలో ఇటీవల మరణించి ఎక్స్ సర్పంచ్ రాజలింగం నిజామాబాద్ లోని విక్టోరియా కాలేజీలో వార్డెన్‌గా విధులు నిర్వహించాడు. ఆరోగ్య పరిస్థితి దృశ్యం మరణించింటంతో వార్డెన్‌గా విధులు నిర్వహించిన రాజలింగం కుటుంబానికి కాలేజీ యాజమాన్యం అండగా నిలిచి 25 వేల ఆర్థిక సాయమందించారు. వారి కుటుంబానికి కాలేజీ యాజమాన్యం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భవిష్యత్తులోనూ అవసరమైన సహాయ సహకారాలందిస్తామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో కాలేజీ మేనేజ్‌మెంట్ మధుసూదన్, జోషి, సంతోష్, కార్తీక్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొని మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## ఎంబిబిఎస్ విద్యార్థికి సన్మానం

**ప్రజాపక్షం /కుంటాల :** మండలకేంద్రానికి చెందిన గుద్దెటి లావణ్య గంగాభూషణ్ దంపతుల కుమారుడు గుద్దెటి సాయి ప్రత్యుష్ ఇటీవల జరిగిన ఎంబీబీఎస్ మొదటి రౌండ్ కౌన్సిలింగ్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 3,885 మెరిట్ ర్యాంక్ సాధించిన సందర్భంగా నిర్మల్ జిల్లా బిజెపి నాయకులు జి.వి రమణ రావు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదలతో చదివి వైద్య విద్యలో సీటు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.వైద్యుడిగా ఎదగాలనే లక్ష్యంతో చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ క్రమశిక్షణతో కష్టపడి చదివి మంచి ర్యాంకు సాధించడం ఎంతోమంది విద్యార్థులకు ఆదర్శం అన్నారు.విద్యార్థి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.

# వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా ఎజిఆర్ 4వ వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** మండల కేంద్రంలోని ఆలూర్ గంగారెడ్డి 4వ వర్ధంతి వేడుకలు ఆయన స్వగ్రామంలో ఆలూర్‌లో వ్యవసాయ క్షేత్రంలో అత్యంత ఘనంగా, భావోద్వేగపూరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో అభిమానులు హాజరై గంగారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజానికి ముఖ్యంగా రైతు రంగానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలూర్ గంగారెడ్డి కుమార్తె విజయభారతి మాట్లాడుతూ తన తండ్రి ఆశయాలను ముందు తీసుకెళ్లటమే జీవిత లక్ష్యమని స్పష్టం చేశారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి రైతుల సమస్యలపై ఎర్రజొన్న ఉద్యమంలో తెలంగాణ మలిదశ సాధన పోరాటంలో కేసీఆర్‌తో కలిసి ఆయన చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు. ఇంజనీరింగ్‌తో పాటు న్యాయవిద్య పూర్తి చేసిన తాను చట్టపరంగా, సామాజికంగా ప్రజలకు ముఖ్యంగా రైతులు, మహిళలు, నిరుపేదలకు అండగా నిలబడుతానని ప్రకటించారు. ఎజిఆర్ ఆలూర్ గంగారెడ్డి ఫౌండేషన్ ట్రస్ట్‌ను మరింత బలోపేతం చేసి దాంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రైతులకు తక్షణ వైద్య సాయం అవసరమైన వారికి మహిళల సాధికారతకు పూర్తి స్థాయిలో సేవలందిస్తామని హామీనిచ్చారు. 22 ఏళ్ల క్యాన్సర్ బాధితునికి ఆర్థిక సాయం అందించామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు, మహిళలకు క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో బార్ల మనీష్, గంగారెడ్డి, మహేందర్, సూర్యరెడ్డి, నవీన్, హరీష్, గంగారెడ్డి ఆత్మీయులు, బంధువులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆస్పత్రిని పరిశీలించిన స్థానిక నాయకులు

**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని స్థానిక నాయకులు పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలోపల అవతలి దిక్కు గల ఖాళీ స్థలంలో పిచ్చిమొక్కలు, గడ్డి విపరీతంగా పెరగడంతో అందులో పాములు, విషపురుగులు, పుట్టే అవకాశముండటంతో ఆ ప్రాంతంలో మోర్తాడ్ సర్పంచ్ బోగ ఆనంద్ పిచ్చిమొక్కలు గడ్డి చనిపోవడానికి గడ్డి మందు పంపింగ్ చేయించారు. అనంతరం ఆస్పత్రిలోని అన్ని గదులను పరిశీలించారు. డాక్టర్లు రోగులకందిస్తున్న సేవలను అక్కడికి వచ్చిన పేషంట్లను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్‌లో ఆపరేషన్ థియేటర్‌లో అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేదా అని డాక్టర్ వివేక్‌ను అడిగి తెలుసుకున్నారు. దీంతో డాక్టర్ వివేక్ ఆపరేషన్ థియేటర్‌లో అన్ని పరికరాలు లేవని అందులో ఏసీ కూడా పని చేయడం లేదని దీంతో శస్త్ర చికిత్స చేసేటప్పుడు ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. దీంతో సాధ్యమైనంత వరకు హాస్పిటల్‌లోని సమస్యలు పరిష్కారానికి తప్పనిసరిగా తన వంతు సహకారాన్నందిస్తానని సర్పంచ్ తెలిపారు. అనంతరం డాక్టర్ వివేక్ సర్పంచ్ భోగ ఆనంద్‌ను అలాగే అనంతరావులను శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ వివేక్ హాస్పిటల్ సిబ్బంది గిర్మాజీ గంగాధర్, రాజేశ్వర్, అనంతరావు పాల్గొన్నారు.



# 11వ రాష్ట్ర జూనియర్ సాఫ్ట్‌బాల్ బాలికల పోటీలు ప్రారంభం

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండల కేంద్రంలోని గ్రీన్‌ఫీల్డ్ మినీ స్టేడియంలో శనివారం 11వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ బాలికల అంతర జిల్లా పోటీలను సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్ ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వంతో పాటు సామాజికంగా కూడా విద్యార్థులు అభివృద్ధి చెందుతారని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. సాఫ్ట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి శోభన్‌బాబు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేసి ఈనెల 27 నుండి 30 వరకు మహారాష్ట్రలోని శంభాజీనగర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో 22 జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అభిషేక్‌గౌడ్, జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మార్కంటి గంగామోహన్, ఉపసర్పంచ్ కొత్తపల్లి అశోక్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ పరిశీలకులు, జిల్లా డివైఎస్ఓ పవన్‌కుమార్, యాసిన్, మల్లేష్‌గౌడ్, నాగభూషణం, సుజాత, నవీన్, రాహుల్, సాగర్, విక్రమ్ పాల్గొన్నారు.



# 40 మంది లబ్ధిదారులకు రూ.13.39 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన శ్రీహరిరావు

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావు శనివారం లబ్ధిదారులకు అందజేశారు. నిర్మల్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 40 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.13 లక్షల 39 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు.వైద్య ఖర్చులు, అనారోగ్య సమస్యల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని శ్రీహరిరావు పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు.సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. తమ కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఊరటనిచ్చిందని తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు కి, కూచాడి శ్రీహరిరావు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటు ఫైనాన్స్ వేధింపులతో పోస్ట్‌మ్యాన్ ఆత్మహత్య

**ప్రజాపక్షం/నేరడిగొండ:** ప్రైవేట్ ఫైనాన్స్ ఏజెంట్ల వేధింపులతో సవర్గం గ్రామానికి చెందిన పోస్ట్‌మ్యాన్ జాదవ్ అనిల్(35) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. విధులు ముగించుకుని వస్తుండగా ఈఎంఐ కోసం ఏజెంట్లు వేధించడంతో మనస్తాపానికి గురై ఈ దారుణానికి ఒడిగట్టాడు. ఫైనాన్స్ సంస్థలపై చర్యలు తీసుకుని బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## పాఠశాలను సందర్శించిన జిల్లా ఎఫ్ఎల్ఎన్ బృందం సభ్యులు

**ప్రజాపక్షం/మావల:** ఆదిలాబాద్ రూరల్ మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పిప్పల్‌ధరిను జిల్లా ఎఫ్ ఎల్ఎన్ బృందం సభ్యులు జాదవ్ రవీందర్, జాదవ్ సంజయ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థుల చదువు, అభ్యసన సామర్థ్యాలను ప్రత్యేక్షంగా పరీక్షించారు. అనంతరం పాఠశాల రికార్డులు, నిర్వహణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యాబోధన రికార్డులు అన్ని సక్రమంగా ఉండటంతో ప్రధానోపాధ్యాయుడిని, ఉపాధ్యాయులను జిల్లా బృందం సభ్యులు అభినందించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచి, నాణ్యమైన పునాది విద్యను అందించడంలో ఇదే రీతిలో ముందడుగు వేయాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుంటుకు వీరయ్య, ఉపాధ్యాయులు పెందూర్ రాజేశ్వర్, బద్రే ఐశ్వర్య పాల్గొన్నారు.

## యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ పరీక్ష 2027కు ఉచిత శిక్షణ

ఎస్‌సి, ఎస్‌టి, బిసి అభ్యర్థులకు

గిరిజన సంక్షేమశాఖ ఉచిత శిక్షణ

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ పరీక్ష 2027 కు సన్నద్ధమవుతున్న జిల్లాలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి అభ్యర్థులకు రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ఉచిత శిక్షణనందించనున్నట్లు గిరిజన అభివృద్ధి అధికారి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజేంద్ర నగర్‌లోని గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో శ్రీరామ్స్ ఐఏఎస్ కోచింగ్ సంస్థ సహకారంతో రెసిడెన్షియల్ విధానంలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ ఇవ్వనుందని, శిక్షణకు అర్హత ఉన్న అభ్యర్థులను ఆబ్జెక్టివ్ టైప్, ఆప్టిట్యూడ్ పరీక్షల ద్వారా ఎంపిక చేస్తారని, దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.3లక్షలకు మించకూడదని తెలిపారు. అభ్యర్థులు "welfare.sriramsias.com" వెబ్‌సైట్‌లో వివరాలను నమోదు చేసుకోవాలి. ఈనెల 23 సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు. మరిన్ని వివరాలకు 9121087421కు ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు సంప్రదించాలన్నారు.

## పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా గణనాథుడి నిమజ్జనోత్సవం

**ప్రజాపక్షం/మాక్లూర్ :** మాక్లూర్ పోలీస్‌స్టేషన్‌లో వినాయక చవితి పండగను పురస్కరించుకుని స్థానిక ఎస్సై అనిల్ పోలీస్ సిబ్బంది ప్రతిష్ఠించిన మట్టి గణపతి నిమజ్జన కార్యక్రమం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. గత 5 రోజులుగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో ప్రత్యేక పూజలందుకున్న విఘ్నేశ్వరుడికి స్థానిక ఎస్సై అనిల్‌రెడ్డి సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో స్వామివారికి ప్రత్యేక పూజలు, హారతి, మహానైవేద్యం సమర్పించారు. అనంతరం పోలీసు సిబ్బంది 'గణపతి బప్పా మోరియా' లయబద్ధమైన నినాదాల మధ్య ఊరేగింపు సాగింది. కార్యక్రమంలో ఎస్సై అనిల్‌రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు భక్తిభావం మధ్య ఐక్యతను పెంపొందేలా ప్రతి ఒక్కరూ జన శోభాయాత్రలను నిర్వహించాలని మండలంలోని అన్ని గ్రామాల్లోని చెరువులో కుంటల వద్ద నిమజ్జన కార్యక్రమాన్ని శాంతి భద్రతలు పాటిస్తూ నిర్వహించాలని మండల ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎస్సై అనిల్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## వాటర్ ట్యాంకులను శుభ్రం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

ప్రజా పక్షం/భైంసా : భైంసా పట్టణంలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుల శుభ్రపరిచి ప్రజలకు స్వచ్ఛమైన,సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టడం జరిగింది.వాటర్ ట్యాంకుల్లో పేరు కుపోయిన మట్టి,మురికి ఇతర వ్యర్థాలను పూర్తిగా తొలగించి, ట్యాంకులను పరిశు భ్రంగా శుభ్రపరిచారు.నీటి నాణ్యత,పరిశుభ్ర తకు ప్రాధాన్యతనిస్తూ క్రమం తప్పకుండా ట్యాంకులను శుభ్రపరచడం ద్వారా ప్రజలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటు న్నారు. ఆలస్యంగా నీటిని విడుదల చేస్తారు.కావునా పట్టణ ప్రజలు సహకరించగ లరు మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి తెలిపారు.

## మోక్ష కర్ర గణపతిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

ప్రజాపక్షం/లోకేశ్వరం : లోకేశ్వరం మండ లంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో కొలువుదీ రిన మోక్ష కర్ర గణపతిని మాజీ శాసనస భ్యులు విఠల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గణ నాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి,ప్రజలం దరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాం క్షించారు.మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి గ్రామా నికి చేరుకున్న సందర్భంగా గ్రామ స్థులు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆయ నకు ఘన స్వాగతం పలికారు.అనంతరం గణపతి సన్నిధిలో గణనాథుని ఆశీస్సులు తీసుకొని,గణేష్ ఉత్సవాల సందర్భంగా గ్రామంలో నెలకొన్న భక్తి వాతావరణాన్ని చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయి,మాజీ ఎంపీపీ లలిత,భోజన్న కాంగ్రెస్ పార్టీ కార్యక ర్తలు,ఆసమ్,మాధవ్,గైక్వాడ్ సాయి నాథ్,అబ్దుల్లాపూర్,గ్రామస్థులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,యువకులు,భక్తులు,తదిత రులు పాల్గొన్నారు.

## నేడే ముధోల్‌లో వినాయక నిమజ్జన శోభాయాత్ర

ప్రజాపక్షం/ముధోల్ : మండల కేంద్రమైన ముధోల్ లో వినాయక నిమజ్జన శోభాయాత్ర నేడు(ఆదివారం) జరుగనుంది. ఏడు రోజుల పాటు పూజలందుకొని నిమజ్జనానికి సిద్ధమ య్యాయి.వినాయక శోభాయాత్ర కొరకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేశారు.ఎలాంటి ఘటనలకు చోటివ్వని ముధోల్ అందరికీ ఆదర్శంగా నిలుస్తూ పేరు పొందుతోంది.నేటి సంవత్సరం కూడా అదే విధంగా పండుగ వాతావరణంలో నిమజ్జనం జరగాలని అందరూ వినాయకుని ఆశీస్సు లతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షి స్తున్నారు.

## కర్ర వినాయకుని దర్శించుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే

ప్రజాపక్షం /తానూర్ : మండలంలోని భోసి గ్రామంలో కొలువై ఉన్న వరసిద్ధి కర్ర వినా యకుని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావు శనివారం దర్శించుకు న్నారు.ఆలయానికి విచ్చేసిన ఆయనకు స్థానిక సర్పంచ్ వసుల సాగర్బాయి నాగ నాథ్,గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఉత్తం బాలేరావ్,గ్రామ కమిటీ సభ్యులు,గ్రామస్తులు శాలువా,జ్ఞాపికతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.

# జివెన్ ప్రతిభకు జాతీయ, అంతర్జాతీయ కీర్తి



ప్రజాపక్షం /నిర్మల్ టౌన్ : చిన్న వయస్సులోనే అసాధా రణ ప్రతిభ కనబరుస్తూ.. నిర్మల్‌కు చెందిన జివెన్ అల్లూరు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నాడు. మూడేళ్ల నిండకముందే తన జ్ఞాపక శక్తి,విషయాలను వేగంగా గుర్తించే సామర్థ్యంతో పలు పురస్కారాలు, రికార్డు సంస్థల గుర్తింపులను సొంతం చేసుకున్నాడు.జివెన్ ప్రతిభను గుర్తించిన ఇంటర్నేషనల్ స్టార్ కిడ్స్ అవార్డ్స్ సంస్థ 'ఇంటెలిజెన్స్ అండ్ మెమరీ' విభాగంలో 'స్టార్ కిడ్' అవార్డుతో సత్కరించింది. అలాగే ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి 'సూపర్ టాలెం టెడ్ కిడ్', 'వన్ ఇన్ ఎ మిలియన్'గా గుర్తింపు పొందాడు.ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ కూడా జివెన్‌ను 'ఐబీఆర్ అచీవర్'గా ఎంపిక చేసింది.మూడేళ్ల నిండక ముందే జివెన్ సుమారు 100 రకాల జంతువులు, పక్షులు, కీటకాలను గుర్తించి, వాటి పేర్లను చెప్పగలుగు తున్నాడు. అదేవిధంగా 70 రకాల వాహనాలు, 50 కార్ల లోగోలు, 24 రంగులు, 12 ఆకారాలు, 39 రకాల పండ్లు, కూరగాయలను గుర్తించే సామర్థ్యాన్ని ప్రదర్శిస్తు న్నాడు. చిన్న వయస్సులోనే ఇంతటి జ్ఞాపకశక్తి, గుర్తింపు సామర్థ్యాన్ని కనబరచడం విశేషంగా నిలిచింది.జివెన్ నిర్మల్‌లో వైద్య సేవలు అందిస్తున్న న్యూరాలజిస్ట్ డాక్టర్ మనోజ్ భరత్, పీడియాట్రిషియన్ డాక్టర్ దివ్య దంపతుల కుమారుడు. చిన్నప్పటి నుంచే జివెన్ ఆసక్తిని గమని చిన కుటుంబ సభ్యులు అతడిని ప్రోత్సహిస్తూ కొత్త విష యాలను నేర్చుకునేలా చేస్తున్నారు. జాతీయ, అంతర్జా తీయ స్థాయిలో జివెన్ సాధిస్తున్న గుర్తింపులు కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషులతో పాటు, నిర్మల్ ప్రజల్లో ఆనందం నింపుతున్నాయి.పిల్లలకు స్ఫూర్తిగా : చిన్న వయస్సులోనే జివెన్ సాధిస్తున్న విజయాలు ఆసక్తి, పట్టుదలతో నేర్చుకుంటే పిల్లల్లోని ప్రతిభకు హద్దులు లేవని చాటుతున్నాయి. తనలోని ప్రతిభను గుర్తించి, కొత్త విషయాలు నేర్చుకుంటూ ముందుకు సాగాలనుకునే ప్రతి చిన్నారికి జివెన్ ఒక నిదర్శనంగా నిలుస్తున్నాడు.

# గణపతి మండపాలకు తప్పని కోతుల బెడద

ప్రజా పక్షం /దిలావర్‌పూర్ : వినాయక చవితి సంద ర్భంగా మండలంలోని గ్రామాలల్లో ఏర్పాటు చేసిన గణ పతి మండపాలకు కోతుల బెడద తప్పడం లేదు. మండ పాల పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న కోతులు భక్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. గ్రామంలో తిరుగుతూ ఇండ్లలో చొరబడి తిండి పదార్థాలు ఇతర వస్తువులను ఎత్తుకెళ్లడం ప్రజలపైకి కరవడానికి రావడం జరుగుతు న్నాయి.నవ రాత్రులు సందర్భంగా మండపాల్లో ఏర్పాటు చేసిన అలంకరణలు,పూజా సామగ్రి, ప్రసాదాలను కోతులు ఎత్తుకెళ్లడం, చిందరవందర చేయడంతో నిర్వా హకులు ఇబ్బందులు పడుతున్నారు.ప్రత్యేకంగా భక్తులు సమర్పించే పండ్లు, కొబ్బరికాయలు, ప్రసాదాల కోసం కోతులు మండపాల వద్దకు వస్తుండటంతో భక్తులు అప్ర మత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. కోతులు ఒక్కసా రిగా మండపాల్లోకి రావడంతో చిన్నారులు,మహిళలు భయాందోళనకు గురవుతున్నారు.మండపాల వద్ద భక్తుల రద్దీ సమయంలో కోతుల సంచారం మరింత ఇబ్బందిక రంగా మారుతోందని నిర్వాహకులు చెబుతు న్నారు.మండపాల వద్ద రాత్రింబవళ్లు భక్తులు పూజలు,భజనలు నిర్వహిస్తుండటంతో కోతుల బెడదను నియంత్రించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతు న్నారు.సంబంధిత అధికారులు స్పందించి కోతులను సురక్షితంగా నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని, వివిధ గ్రామాలలో గణపతి మండ పాల నిర్వాకులు కోతుల బెడదను తప్పించుకునేందుకు మండపాలకు వలను కట్టి కట్టడి చేస్తున్నారు.గణపతి మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# 21 న జిల్లా స్థాయి కబడ్డీ పోటీల ఎంపికలు

ప్రజాపక్షం /కుంటాల : మండల కేంద్రంలోని సృజన విద్యానిలయంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఈ నెల జూనియర్ బాలబాలికలకు జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు ఉంటాయని అసోసియేషన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి ఎన్. భూపతి రెడ్డి,బి. సునిల్,డైరెక్టర్ కొత్తకాపు గంగన్న,ప్రిన్సిపాల్ కె. సునంద తెలిపారు.సబ్ జూనియర్స్ విభాగం లో 5.11.2006 తర్వాత జన్మించిన వారు అర్హులని, బాలురు 75 కిలోల లోపు, బాలికలు 65 కిలోల లోపు ఉండాలని చెప్పారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఆధార్,జనన ధ్రువీకరణ పత్రం, పదవ తరగతి మెమో పత్రాలతో హాజరు తప్పనిస రిగా తీసుకురావాలని సూచించారు.వివరాలకు శ్రీని వాస్9848 9594 90 , కె సునిల్630 184 3139 పి ఈ టి ఎస్. నవీన్ ను9912904617 సంప్రదించాలి.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో డిటిడిఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాపక్షం/తానూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను జిల్లా గిరిజన అభి వృద్ధి అధికారి (డిటిడిఒ) సి.హెచ్. నిహారిక శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులు,విద్యార్థుల హాజరు,మధ్యాహ్న భోజన వంటశాల,నిత్యావసర సరుకుల నిల్వ గది,మరుగు దొడ్లు,పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు.అనం తరం 10వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లా డారు.ఈ తనిఖీలో శివాజీ,ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## భోసి కర్ర వినాయకుని దర్శించుకున్న కర్బాల,ఎల్వి భక్తులు

ప్రజాపక్షం/తానూర్ : మండలంలోని కార్బాల,ఎల్వి గ్రామస్తులు గత 15 సంవత్సరాల నుండి భోసి గ్రామంలోని వరసిద్ధి కర్ర వినాయకుని దర్శనానికి పాదయాత్రగా వస్తున్నట్లు తెలిపారు.భాగంగా శని వారం మండలంలోని కార్బల,ఎల్వి,మరియు మహా రాష్ట్ర బన్నెల్లి,గ్రామల భక్తులు పాదయాత్రగా భోసి గ్రామానికి చేరుకుని కర్ర వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## కూచులాపూర్‌లో ప్రీ-ప్రైమరీ స్కూల్ ప్రారంభం

### చిన్నారుల విద్యకు తొలి అడుగు

ప్రజాపక్షం/బోథ్ : బోథ్ మండలంలోని కూచులాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీప్రైమరీ స్కూల్‌ను మండల విద్యాధికారి ఎండి. హుస్సేన్ శనివారం ప్రారంభించారు.పాఠశాల ఉపాధ్యాయులు శ్రావ్యరాణి,ర ఇదీర్,స్కూల్ చైర్మన్ ప్రమీల,ప్రీప్రైమరీ టీచర్ దీపిక,గ్రామ సర్పంచ్ నారాయణ, ఉపసర్పంచ్ అరుణ్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ స్టీల్ బ్యాంకుకు 25 స్టీల్ ప్లేట్లు విరాళం

ప్రజా పక్షం/సర్నాపూర్ జి : గొల్లమాడ గ్రామ పంచా యతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టీల్ బ్యాంకుకు రావుల చిలుక 25 స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు.గ్రామంలో జరిగే శుభకార్యాలు,ఇతర కార్యక్రమాలకు స్టీల్ సామగ్రి ఉపయో గపడేలా స్టీల్ బ్యాంకును ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ విరాళం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు రావుల చిలుకను అభినందించారు.గ్రామ సర్పంచ్ చెన్న వసంత ల స్యయ్య, ఉప సర్పంచ్ బట్టి భూమన్న,పంచాయతీ కార్య దర్శి సల్ల సంధ్యరెడ్డి, గ్రామ పంచాయతీ పాల్గొన్నారు.

# ఎం.ఎ. ఇంగ్లీష్, ఎం.కాం కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభం

ప్రజా పక్షం/భైంసా : భైంసా గోపాలరావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో టిజి సిపిజిఇటి–2026 కన్వీనర్ కోటా ద్వారా పీజీ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైంది. కన్వీనర్ కోటా కింద సీట్లు అలాట్ అయిన విద్యార్థులు కళాశాలలో రిపోర్టింగ్ చేస్తు న్నారు.ఇందులో భాగంగా శనివారం ఎం.ఏ. ఇంగ్లీష్‌లో ఒక విద్యార్థి, ఎం.కాంలో ఒక విద్యార్థి కళాశాలలో రిపోర్ట్ చేసి ప్రవేశం పొందారు. కళాశాలలో పీజీ కోర్సులు అందుబాటులోకి రావడంతో స్థానికంగా ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు మరింత అవ కాశం లభించినట్లయింది.టిజి సిపిజిఇటి–2026 ద్వారా కన్వీనర్ కోటాలో సీట్లు అలాట్ అయిన విద్యార్థులు సెప్టెంబర్ 20వ తేదీలోగా కళాశాలలో రిపోర్ట్ చేసి తమ ప్రవేశాలను పూర్తి చేసుకోవాలని కళా శాల ప్రిన్సిపాల్ శ్రీ కర్రోల బుచ్చయ్య పీజీ సమన్వయకర్త డా. యు. రవికుమార్ తెలిపారు.కళాశాలలో ఎం.ఏ.ఇంగ్లీష్ ఎం.కాం కోర్సుల్లో ప్రవేశాలకు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## పాఠశాల విద్యార్థుల వ్యవసాయ క్షేత్ర పర్యటన

ప్రజా పక్షం /దిలావర్ పూర్ : నో బ్యాగ్ డే లో భాగంగా శనివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్థానిక వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి వ్యవసాయం పైన అవగాహన పెంచుకొని స్థానిక రైతులను కలిసి పంటలకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించి వ్యవసాయంలో ఉండేటువంటి కష్టనష్టాలను రైతుల ద్వారా తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎల్ నీనో ప్రభావం పంట లపై ఎలా ఉంటుందో పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు సల్ల పోశెట్టి రైతులకు వివరించడం జరిగిందిక్షేత్ర పర్యటనకు వెళ్లిన విద్యా ర్థులను ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.సదా నందం,ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు నాగభూషణం అభినందిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సల్ల పోశెట్టి,లక్ష్మ ణరావు, , శేఖర్, శ్రీప్రియ,సునీత,స్వప్న మరియు విద్యా ర్థులు,రైతులు పాల్గొన్నారు.

## వ్యర్థాల నిర్వహణ, పారిశుద్ధ్యంపై అవగాహన

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : స్వచ్ఛతా హి సేవా ప్రచారంలో భాగంగా విబిజి రామ్ జి,సెర్ప్ సిబ్బందితో జిల్లా గ్రామీణ స్వచ్ఛ భారత్ మిషన్,గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అవగా హన సమావేశం నిర్వహించారు.సమావేశంలో భాగంగా జిల్లా గ్రామీ ణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ, చెత్తను వివిధ పద్ధతుల్లో వేరు చేయడం,తగ్గించడం, పునర్వినియోగం, పునరుత్పత్తి పద్ధతులను ప్రోత్సహించడం పై కూలంకషంగా వివరించారు. వ్యర్థాల నుండి సంపద సృష్టించే విధానాలు,పరిశుభ్రత,పారిశుద్ధ్యం, చెత్త నిర్వహణ పద్ధతులపై సిబ్బందికి స్పష్టమైన అవగాహన కల్పిం చారు.గ్రామాలు పచ్చదనంతో, పరిశుభ్రంగా వికసించాలంటే సమాజ భాగస్వామ్యం ఎంతో అవసరమని,పర్యావరణహిత స్థిరమైన జీవన పద్ధతులను పెంపొందించుకోవాలని వివరించారు.అనంతరం అందరూ స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. గ్రామీణాభివృద్ధి సంస్థ అధికా రులు,ఇతర అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల రక్షకులే పోలీసులు

### సబ్ ఇన్స్పెక్టర్ గణేష్

ప్రజాపక్షం/సర్నాపూర్ జి : రాజ్యాంగ పరిధిలో చట్టాలను రక్షిస్తూ,ప్రజలలో శాంతిభద్రతలను కాపాడడమే పోలీసుల కర్తవ్యం అని సర్నాపూర్ జి సబ్ ఇన్స్పెక్టర్ గణేష్ వివరించారు.శనివారం స్థానిక సర్నాపూర్ జి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం నో బ్యాగ్ డే లో భాగంగా విద్యార్థు లను స్థానిక పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి, పోలీసు విధి నిర్వహణ గురించి అవగాహన కల్పించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ మరియు అసి స్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ అదేవిధంగా పోలీస్ కానిస్టేబుల్స్ యొక్క విధుల గురించి పిల్లలకు పూర్తిగా ప్రత్యక్షంగా వివరిస్తూ,అవగాహన కల్పిం చడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు స్టేషన్ హౌస్ ఆఫీసర్ సంక్షిప్తంగా సమాధానాలు ఇవ్వడం జరి గింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీంద్ర కుమార్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు భూమేష్, చైతన్య రాణి, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ శంకర్, ఫిజికల్ డైరెక్టర్ దర్శనం దేవేందర్, ఉపాధ్యా యులు సాయినాథ్,నర్సయ్య,రాణి మొదలగు వారు పాల్గొన్నారు.



# నానో ఎరువుల వాడకంతో అధిక ప్రయోజనం

**ప్రజాపక్షం / రెబ్బెన :** వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని నానో ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు. మండల కేంద్రంలో శనివారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నానో యూరియా, డిఎపి వినియోగంపై రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పంటల ఎదుగుదలకు నత్రజని, భాస్వరం వంటి పోషకాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. నానో యూరియా, నానో డిఎపిలను ఆకులపై పిచికారీ చేయడం వల్ల ఎరువుల సామర్థ్యం పెరిగి పంటలకు పోషకాలు సమర్థవంతంగా అందుతాయని తెలిపారు. పంట దశ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ శాఖ సూచించిన మోతాదులోనే పిచికారీ చేయాలని చెప్పారు. పురుగు



మందులు, ఇతర ఎరువులతో కలిపి వాడే ముందు సీసా లేబుల్‌పై ఉన్న సూచనలను గమనించి అనుకూలతను నిర్ధారించుకోవాలని సూచించారు. అనంతరం రైతుల సందేహాలను నివృత్తి చేసి తగిన సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎటిఎంఎ అధికారి పి.సంజీవ్, మండల వ్యవసాయ అధికారి డి.దిలీప్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 1న ప్రత్యేక రక్తదాన శిబిరాలు

## డిఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్

**ప్రజాపక్షం / నస్పూర్ :** గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 1వ తేదీన జిల్లావ్యాప్తంగా ప్రత్యేక రక్తదాన వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలిపారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాల్లో భాగంగా శనివారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి చేపట్టిన అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు రక్తదాన అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గర్భిణులు, బాలింతలు, సికిల్ సెల్, తలసీమియా, అత్యవసర విభాగాల్లోని రోగుల ప్రాణాలను కాపాడేందుకు రక్తం అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. రక్తదాన విశిష్టతపై ప్రజల్లో




చైతన్యం కలిగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ ర్యాలీలో ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ అశోక్ కుమార్, వైద్యులు సుధాకర్ నాయక్, శ్రీధర్, రమ్య, అమన్, మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, రెడ్ క్రాస్ ప్రతినిధి మహేందర్, తలసీమియా సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్, ఐసీటీసీ, దిశ ప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అడ్డా కార్మికులకు శాశ్వత స్థలం కేటాయించాలి

**ప్రజాపక్షం / మంచిర్యాల :** రోడ్ల పక్కన ఉపాధి కోసం ఎదురుచూస్తున్న అడ్డా కార్మికులకు శాశ్వత స్థలం కేటాయించి మౌలిక వసతులు కల్పించాలని హింద్ మజ్దూర్ సభ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణకు శనివారం వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని ఓవర్ బ్రిడ్జి, ముక్రం చౌరస్తా ప్రాంతాల్లో వందలాది మంది కార్మికులు ఎండ, వర్షం, ట్రాఫిక్ సమస్యల నడుమ పనుల కోసం వేచి ఉండాల్సి వస్తోందని పేర్కొన్నారు. కార్మికుల కోసం సురక్షిత స్థలంతో పాటు షెడ్లు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు, బెంచీలు వంటి కనీస సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. అర్హులైన కార్మికులను ఈశ్రమ్ పోర్టల్, ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానించేందుకు ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించాలని



విజ్ఞప్తి చేశారు. అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎంపీ చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి షఫీ, పట్టణ అధ్యక్షుడు ఎండి హుస్సేన్, జిల్లా కార్యదర్శి తగురం శ్రీనివాస్, నాయకుడు పల్లపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసపూరిత హామీలపై పోరాటం ఆగదు

## బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

**ప్రజాపక్షం / కాసిపేట :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య విమర్శించారు. మండలంలోని పల్లంగూడ పంచాయతీ పరిధి గోండుగూడలో శనివారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడిచినా ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదని మండిపడ్డారు. 22ఏ భూ చట్టం పేరిట ప్రభుత్వం ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోందని, నిద్రలేకుండా చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు, 22ఏ నుంచి భూములను రక్షించే వరకు బాధితుల తరఫున బిఆర్ఎస్ అండగా నిలిచి పోరాడుతుందని స్పష్టం చేశారు. గ్రామాల్లో తాగునీరు, విద్యుత్ సమస్యలు తీవ్రరూపం దాల్చాయని, ప్రజా సమస్యలను గాలికొదిలేసిన ప్రభుత్వ తీరుపై త్వరలోనే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# నో బ్యాగ్ డేతో విద్యార్థుల్లో సృజనాత్మకత

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** విద్యార్థులపై పుస్తకాల భారం తగ్గించి వారిలోని సృజనాత్మకతను వెలికితీయడానికే నో బ్యాగ్ డే ఎంతగానో దోహదపడుతుందని ప్రధానోపాధ్యాయురాలు బి.అనురాధాబాయి పేర్కొన్నారు. కాగజ్‌నగర్ మండలం భట్టుపల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయురాలు ఆధ్వర్యంలో నో బ్యాగ్ డే నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం, జాతీయ విద్యా విధానం మార్గదర్శకాలకు అనుగుణంగా విద్యార్థులకు ఒత్తిడి లేని వాతావరణం కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారు. పుస్తకాల చదువుకు విరామం ఇచ్చి ఆటలు, పాటలు, చిత్రలేఖనం, విజ్ఞానశాస్త్ర ప్రయోగాలు, డిబేట్లు ఏర్పాటు చేశారు. అల్లూరి సీతారామరాజు, రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీ బాయి వేషధారణల్లో విద్యార్థులు ప్రదర్శించిన ఏకపాత్రాభినయాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం నింపి, దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు టి.నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాస్థాయి నెట్‌బాల్ ఎంపిక పోటీలు

**ప్రజాపక్షం / మందమర్రి :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లాస్థాయి నెట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్‌జిఎఫ్ సెక్రటరీ యాకుబ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంవేణు తెలిపారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పాత బస్టాండ్ సమీపంలోని హైదరాబాద్ కృష్ణవేణి పాఠశాలలో ఈ ఎంపికలు జరుగుతాయని పేర్కొన్నారు. అండర్14, అండర్17 విభాగాల్లో బాలబాలికలకు పోటీలు ఉంటాయని వెల్లడించారు. ఆసక్తి గల క్రీడాకారులు ఉదయం 9 గంటల వరకు పాఠశాల మైదానానికి చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ వెంట తప్పనిసరిగా ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, పాఠశాల బోనఫైడ్ సర్టిఫికెట్ తీసుకురావాలని స్పష్టం చేశారు.

# ఘనంగా లక్ష్మి గణపతి హోమం

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల పట్టణంలోని లక్ష్మి బాలాజీ గణేశ్ మండలి వద్ద అట్టహాసంగా లక్ష్మి గణపతి హోమం నిర్వహించారు. పట్టణంలోని 59 వ డివిజన్‌లో లక్ష్మి బాలాజీ గణేశ్ మండలిని దాదాపు ఇరవై సంవత్సరాల నుండి అట్టహాసంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా లక్ష్మి గణపతి సహిత హోమంను నిర్వహించడంతో పాటు పెద్ద ఎత్తున మహిళలు కుంకుమపూజలను నిర్వహించారు. ఆదివారం రోజున సిద్ధి బుద్ధి సమేత గణపతి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడానికి నిర్వాహకులు ఏర్పాట్లు కూడా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక నవరాత్రి గణపతి ఉత్సవాలలో పెద్ద ఎత్తున డివిజన్ వాసులతో పాటు చుట్టుపక్కల కాలనీల ప్రజలు పాల్గొంటున్నారు.

# నేడు సేవాభారతి ఆధ్వర్యంలో 10కె రన్‌లో పాల్గొనండి

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల పట్టణంలో ఈ నెల 20వ తేదీన ఫిట్ ఇండియా ఫిట్ మంచిర్యాల నినాదంతో సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న 5కె/10కె రన్ కార్యక్రమంలో అధికసంఖ్యలో ప్రజలు పాల్గొనాలని సేవా భారతి సభ్యుడు రఘునాథ్ వెరబెల్లి కోరారు.అందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు తమ పేర్లను 9160603222 కు సంప్రదించి నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి అధ్యక్షుడు వొడ్నాల లక్ష్మి నారాయణ, గాజుల ముఖేష్‌గౌడ్, కస్తూరి నాగరాజు, పట్టి వెంకటకృష్ణ, బియ్యాల సతీష్‌రావు, అమిరిశెట్టి రాజ్‌కుమార్ , రంగ శ్రీశైలం, బొట్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# పోషణ లోపం నివారణకు సమష్ఠ కృషి అవసరం

**ప్రజాపక్షం / మంచిర్యాల :** పిల్లల్లో పోషణ లోపాన్ని నివారించి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు తల్లులు పోషకాహార పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలని 11వ వార్డు కార్పొరేటర్ హరిక్రిష్ణ పేర్కొన్నారు. పోషణ్ మాసం 2026 కార్యక్రమంలో భాగంగా శనివారం సున్నంబట్టి మూడో కేంద్రంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యవంతమైన పిల్లల తల్లులు, పోషణ లోపం ఉన్న పిల్లల తల్లుల మధ్య పరస్పర అనుభవాల మార్పిడి కార్యక్రమం చేపట్టారు. పిల్లలకు అందించాల్సిన పోషకాహారం, సరైన ఆహారపు అలవాట్లు, ఇంటి వద్ద పాటించాల్సిన ఆరోగ్యకరమైన పద్ధతులు, పరిశుభ్రతపై తల్లులకు సూచనలు చేశారు.

# ప్రమాద బీమా చెక్కు పంపిణీ

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల నియోజకవర్గంలోని గాయత్రి బ్యాంకు శాఖ ఖాతాదారుడు సిరిపురం మల్లేష్ ప్రమాదవశాత్తు మరణించడంతో శనివారం మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేంసాగర్‌రావు చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కును మృతుని కుటుంబసభ్యులకు అందజేశారు.బ్యాంకు జూనియర్ అధికారి ఇ.శివకుమార్, డి.రాజశేఖర్, ఆర్.రమేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, కో ఆప్షన్ సభ్యులు మినాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పౌనూర్ ఆకుతోట చెరువుకు మరమ్మతులు కరవు

**ప్రజాపక్షం / జైపూర్ :** మండలంలోని పౌనూర్ గ్రామ ఆకుతోట చెరువు మత్తడి, తూముల నిర్వహణను అధికారులు గాలికొదిలేయడంతో ఆయకట్టు రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. చెరువులో చేపల పెంపకానికి అనుమతులు మంజూరు చేసిన సంబంధిత శాఖ అధికారులు, నీటి నిల్వకు కీలకమైన నిర్మాణాల మరమ్మతులను పూర్తిగా విస్మరించారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఆకుతోట చెరువును క్షేత్రస్థాయిలో పరిశీలించి, మత్తడి, తూములకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని గ్రామ రైతులు కోరుతున్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలందించాలి

**ప్రజాపక్షం / బెల్లంపల్లి టౌన్ :** ప్రజలకు సత్వర, పారదర్శక, నాణ్యమైన సేవలందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మంచిర్యాల డిసిపి ఎ. భాస్కర్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆయన సందర్శించారు. స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, సిబ్బంది పనితీరు, శాంతిభద్రతల పరిస్థితులను పరిశీలించారు.మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేసి నేరాల నియంత్రణ, రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి స్పష్టం చేశారు.

# పౌష్టికాహార సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి

**ప్రజాపక్షం / పెంచికలపేట్ :** అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార సరుకులను లబ్ధిదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని ఎల్లూరు గ్రామ సర్పంచ్ చప్పిడే రవీందర్ సూచించారు. మండలంలోని ఎల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.సేవలందించడంలో ఎలాంటి అలసత్వం వహించకూడదని, లబ్ధిదారుల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారిపై చెట్ల పొదల తొలగింపు

**ప్రజాపక్షం / పెంచికలపేట్ :** కాగజ్‌నగర్ నుంచి పెంచికలపేట్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై వాహనదారులకు ఇబ్బందిగా మారిన చెట్ల పొదలను శనివారం తొలగించారు. సార్సాలాదరోగపల్లి గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో రహదారి పక్కన ఉన్న పొదలు రోడ్డుపైకి విస్తరించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రహదారిపై అడ్డంకులు తొలగిపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పాయి. సమస్యపై తక్షణమే స్పందించి పరిష్కరించిన సర్పంచ్‌కు గ్రామస్తులు, ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ప్రజాపక్షం / జన్నారం :** గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు తగిన ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని బంగారి తండా సర్పంచ్ నిర్మల సూచించారు. మండలంలోని బంగారి తండా అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వాణితో కలిసి ఆమె మాట్లాడుతూ గర్భిణులు సరైన ఆహార నియమాలు పాటించాలని చెప్పారు.పంచాయతీ కార్యదర్శి శ్యామ్‌చంద్, అంగన్‌వాడీ టీచర్ నీలా బాయి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**జన్నారం :** కిశోర బాలికలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని మహిళా సాధికారత కేంద్రం ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు లిప్సిక సూచించారు. మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషకాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ప్రతిరోజూ సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం

### మాజీ ఎమ్మెల్యే దాసరి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల రోడ్డులో పూసాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వైస్ ప్రెసిడెంట్,బిఆర్ఎస్ యువ నాయకులు,చొప్పరి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం మండపం వద్ద నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరయ్యారు. బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి,మాజీ కౌన్సిలర్ పస్తెడ మమత సంపత్, అనుమాల బాపూరావు, బిఆర్ఎస్ యువ నాయకులు పురం రమణ,చొప్పరి లక్ష్మ రాజం,బొజ్జ శరత్ కుమార్, చొప్పరి అంజయ్య,వేయికండ్ల నరేందర్,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,చొప్పరి సాయికుమార్,శివ,స్థానిక ప్రజలు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు అంటేనే ఉత్తములు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ఉపాధ్యాయులు అంటేనే ఉత్తములని వారి సమాజానికి మార్గదర్శకులని నేడు వివిధ ఉన్నత రంగాలలో ఉన్నామంటే గురువుల పాత్ర అమోఘమని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని 32 మంది ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులకు,ఉత్తమ ఉపాధ్యాయ ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు. మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత ఎంపీడీవో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ గోల్డ్ బల్బీర్ కౌర్,కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్,మండలంలోని ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు

**ప్రజా పక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో శనివారం మండల ప్రత్యేక అధికారి రవీందర్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు.సమావేశంలో పారుపల్లి సర్పంచ్ సంపత్ మాట్లాడుతూ.. పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాత్రాజ్ పల్లిలో గల 25 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేయడంతో పాటు, రోడ్డును ధ్వంసం చేసిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన అధికారులను ప్రశ్నించారు. మండలంలోని రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందడం లేదని అధికారుల దృష్టికి తెచ్చారు.ఈ సమావేశంలో కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,సూపరింటెంట్ సురేష్ తో పాటు వివిధ శాఖల మండల అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# భక్తి భావంతో వినాయక నిమజ్జనం చేయాలి

### మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్

**ప్రజాపక్షం /రాయికల్ :** రాయికల్ పట్టణంలో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నటువంటి గణేష్ నవరాత్రి ఉత్సవాలు,అదే భక్తి భావంతో,ఉత్సాహంతో ఈనెల 23,24,25 తేదీ లలో ముగించాలని,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దీనికి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాయికల్ పట్టణంలో గణేష్ నిమజ్జనం ఉత్సవాలు ఈనెల 23,24,25 తేదీలలో నిర్వహించడం జరుగుతున్నదని,దీనికి రాయికల్ మున్సిపల్ ఆధ్వర్యంలో భక్తులకు,ప్రజలకు,యువజన సంఘాల సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయడం జరుగుతున్నదని,అలాగే భారీ గణపతి విగ్రహాలను నిమజ్జనం చేయడానికి క్రేన్ సౌకర్యం కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు.ఇట్టి వసతులు పోలీస్ శాఖ ఆదేశాల మేరకు ఈనెల 23,24,25తేదీలలో మాత్రమే సమకూర్చడం జరుగుతుందని,అటు తర్వాత వసతులు కల్పించబడవని దీనిని భక్తులు,యువజన సంఘాల సభ్యులు,పట్టణ ప్రజలు గమనించాలని కోరారు.పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా,ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా గణేష్ మండప నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయాలని ఆయన కోరారు.పట్టణ ప్రజలు అందరూ గణేష్ నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా జరుపుకోవాలని,దీనికి పట్టణ ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.



# చిన్నారుల విద్యాభివృద్ధికి సమాజం తోడ్పాటు అవసరం

### లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మెన కుమార్

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** చిన్నారుల విద్యా వికాసానికి, ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా ప్రోత్సాహం అందించాలని లయన్స్ క్లబ్ పిలుపునిచ్చింది.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల పరిధిలోని భీమ్ రాజ్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ మండల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్ ను ఉప సర్పంచ్ బొమ్మన రాజమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం జాతీయ పోషణ మాసం సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పలకలు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మన కుమార్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ జ్యోతి మాట్లాడుతూ చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో కీలకమని పేర్కొన్నారు.జాతీయ పోషణ మాసోత్సవాల సందర్భంగా ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు,బాలింతలు,చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యతో పాటు పోషకాహార విలువలపై అవగాహన కల్పిస్తున్నామని,లయన్స్ క్లబ్ వారు ముందుకు వచ్చి చిన్నారులకు పలకలు అందించడం ఎంతో అభినందనీయమని అన్నారు.



# బాలల రక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, రక్షణతో పాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల అన్నారు.శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో మిషన్ బాల సురక్ష–శిక్షా, న్యాయ 2026లో భాగంగా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా నామినేట్ చేసిన ఉపాధ్యాయులకు పిల్లల హక్కులపై వన్ డే సెన్సిటైజేషన్ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల, అదనపు జిల్లా సెషన్స్ జడ్జి (పోక్సో) కె. స్వప్న రాణి, డీసీపీ రాంరెడ్డి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి సునీత కుంచాల మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, రక్షణతో పాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, విద్యాశాఖ సంయుక్తంగా అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయని తెలిపారు. పిల్లలు తల్లిదండ్రుల కంటే ఎక్కువ సమయం పాఠశాలల్లో ఉపాధ్యాయులతో గడుపుతారని, కొన్ని సందర్భాల్లో తల్లిదండ్రులతో పంచుకోలేని సమస్యలను కూడా ఉపాధ్యాయులతో పంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులకు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా బాధ్యతలు అప్పగించారని తెలిపారు.చిన్నారులపై జరుగుతున్న లైంగిక వేధింపులు, అఘాయిత్యాలను అరికట్టడంతో పాటు పిల్లలను రక్షించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. పిల్లలపై నేరాలకు పాల్పడే వారిలో ఎక్కువ మంది వారికి తెలిసినవారే ఉండే అవకాశం ఉన్నందున,పిల్లల భద్రత విషయంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## పెద్దపల్లి జిల్లా వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తాం

### కన్స్యూమర్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు మడ్డి శ్రవణ్ గౌడ్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** నూతనంగా ఎన్నికైన కన్స్యూమర్ రైట్స్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మడ్డి శ్రవణ్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వినియోగదారుల హక్కులపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. జరిగినప్పుడు సంబంధిత అధికారులను ఆశ్రయించేలా అవగాహన కల్పిస్తామని,అక్రమంగా అధిక ధరలకు వస్తువులు విక్రయించడం,కల్తీ పదార్థాల విక్రయం, నాణ్యత లేని వస్తువులు, అపరిశుభ్రమైన హోటళ్లు,రెస్టారెంట్ల నిర్వహణ వంటి అంశాలపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు.

## సెప్టెంబర్ 26న యువ టూరిజం క్లబ్స్ జిల్లా స్థాయి పోటీలు

### జిల్లా యువజన,క్రీడాశాఖ అధికారి సురేష్

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల్లో పర్యాటక ప్రాంతాలు, సాంస్కృతిక వారసత్వం, పర్యావరణ పరిరక్షణతో పాటు తెలంగాణ పర్యాటక ప్రాధాన్యతపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో యువ టూరిజం క్లబ్స్ జిల్లా స్థాయి పోటీలు సెప్టెంబర్ 26న పెద్దపల్లి కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, పాఠశాలల విభాగంలో ప్రథమ బహుమతిగా రూ. 15,000, ద్వితీయ బహుమతిగా రూ.12,000, తృతీయ బహుమతిగా రూ.10,000అందజేయనున్నట్లు పేర్కొన్నారు.కళాశాలల విభాగంలో ప్రథమ బహుమతిగా రూ.20,000,ద్వితీయ బహుమతిగా రూ. 15,000,తృతీయ బహుమతిగా రూ.12,000 నగదు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.పోటీలకు సంబంధించిన ఇతర వివరాల కోసం 9963 960063నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

## శిశు గృహ చిన్నారిని ఆసుపత్రికి తరలించిన సీనియర్ సివిల్ జడ్జి

**ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ ఆదేశాల మేరకు శిశు గృహానికి చెందిన ఐదు నెలల చిన్నారిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించారు. శిశు గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన న్యాయమూర్తి అక్కడి చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. వైద్యుల సూచన మేరకు మరింత మెరుగైన చికిత్స అవసరమని తేలడంతో చిన్నారిని నీలోఫర్‌కు రిఫర్ చేశారు. జడ్జి ఆదేశాలతో అధికారులు ప్రత్యేక వాహనంలో చిన్నారిని హైదరాబాద్‌కు తరలించి వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. చిన్నారి ఆరోగ్యం పట్ల తక్షణమే స్పందించిన జడ్జి యశ్వంత్ సింగ్ మానవతా దృక్పథాన్ని పలువురు కొనియాడారు.

## సర్వసభ్య సమావేశంలో అధికారి కునుకు!

**ప్రజాపక్షం/ముత్తారం :** గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతి 45 రోజులకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది.అయితే,ఈ సమావేశంలో మత్స్య శాఖకు చెందిన మండల ఫీల్డ్ ఆఫీసర్ రాజ్ కుమార్ వ్యవహరించిన తీరు చర్చనీయాంశంగా మారింది.ముత్తారం మండలంలోని 15 గ్రామ పంచాయతీల పరిధి నుంచి వచ్చిన సర్పంచులు తమ గ్రామాల సమస్యలను సభ దృష్టికి తీసుకువస్తుండగా, సదరు అధికారి తనకు ఏమీ పట్టనట్లుగా కునుకు తీస్తూ నిద్రలోకి జారుకున్నారు.బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించిన సదరు అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులుపై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల పరిధిలోని మైదంబండ క్లస్టర్ పరిధి లోని పలు గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి అనూష ఆదేశాల మేరకు శనివారం మండల విస్తరణ అధికారి ఏఈఓ. శశిధర్ వరి రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పంటను ఆశించే బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల విస్తరణ అధికారి శశిధర్ సూచించారు. రైతులు తమ పొలాలను గమనిస్తూ, ప్రారంభ దశలోనే తగిన నివారణ చర్యలు చేపట్టాలని,సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం ఇవ్వాలని తొట్ల తిరుపతి యాదవ్‌కు వినతి

**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం బేగంపేట్ ఎక్స్ రోడ్‌లోని మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్‌ను రత్నాపూర్ మాదిగ సంఘం కుల స్తులు, మహిళలు కలిసి రత్నాపూర్ గ్రామం మేడిపల్లి శివారు ప్రాంతంలోని సర్వే నంబర్లు 135, 136లో గల భూమిని కోకాకోలా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం భూసేకరణ నిమిత్తం తీసుకోవడం జరిగిందని ఈ భూమిపై మా మాదిగ కుల సంఘానికి చెందిన సభ్యులు గత 50 సంవత్సరాలుగా జీవనోపాధి పొందుతూ వస్తున్నామని భూసేకరణ కారణంగా తమ సంఘ సభ్యుల జీవనోపాధికి నష్టం కలుగుతున్నందున, తమకు తగిన నష్టపరిహారం అందించాలని తమ సంఘానికి కేటాయించిన భూమికి కూడా తగిన నష్టపరిహారం అందించాలి. అధ్యక్షులు కండె గట్టయ్య ,ఉపాధ్యక్షులు బెజ్జల రాములు,బెజ్జల సంజీవ్ కొండరి సది,వార్డ్ సభ్యులు కండె సాహితి, కండె లక్ష్మి పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ నిర్వహణ కమిటీ ఎన్నికలకు నోటిఫికేషన్

### జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా శాఖ నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసేందుకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.నిర్వహణ కమిటీ సభ్యుల పదవులకు పోటీ చేయదలచిన అభ్యర్థుల నుంచి సెప్టెంబర్ 24, 2026న ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు,నామినేషన్లను జిల్లా ఉపాధి కార్యాలయం కలెక్టరేట్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, రూమ్ నెం. 233లో దాఖలు చేయాలని పేర్కొన్నారు.నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు రూ.10,000/ నామినేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, ఈ ఫీజు తిరిగి చెల్లించబడదని ,ఎన్నికలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం ఎన్నికల అధికారి ఫోన్ నంబర్ 9640016079ను సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.